పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com
మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 29 బుధవారం 29-4-2026 పేజీలు 12 వేల 5/-

## నేడే బెంగాల్ తుది దశ పోరు

**మమత, మోదీల వ్యక్తిగత పోటీగా మారిన ఎన్నికలు**
**కీలకంగా కోల్‌కతా మహానగరం**
**ప్రభావం చూపనున్న 'సర్'**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28**
పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు సీఎం మమతా బెనర్జీకి, ప్రధాని మోదీకి మధ్య ప్రత్యక్ష పోరుగా మారాయి. బుధవారం చివరి దశలో భాగంగా ఏడు జిల్లాల్లోని 142 స్థానాలకు పోలింగ్ జరగనుంది. కీలక నేతలైన మమతా బెనర్జీ, బీజేపీకి చెందిన విపక్షనేత సువేందు అ?ధికారిల భవితవ్యం కూడా ఈ దశలోనే తేలనుంది. దక్షిణ బెంగాల్‌లోని ఈ నియోజకవర్గాలన్నీ తృణమూల్‌కు కంచుకోటల్లాంటివి కాగా, వాటిని ఆ పార్టీ నిలబెటు ట్టుకుంటుందా అన్నది ఆసక్తికరంగా మారింది. బీజేపీ ఉత్తర బెంగాల్‌లో కొంతవరకు ప్రభావం చూపగలిగినా, దక్షిణ బెంగాల్‌లోనూ దారులు ఏర్పాటు చేసుకోలుగుతుందా అన్నదాన్ని ఈ ఎన్నికలు తేల్చనున్నాయి. మొదటి దశలో హోరాహోరీగా జరిగిన పోరు తర్వాత రెండో దశ రెండు పార్టీలకు మరింత కీలకంగా మారిందని రాజకీయవర్గాలు భావిస్తున్నాయి. గతంలో ఈ 142 సీట్లలో బీజేపీ పలుసీట్లలో కొద్దిపాటి తేడాతో ఓడిపోయింది. 14 సీట్లలో కేవలం 10వేల తేడాతో ఓడిపోతే, 50 సీట్లను 25 వేల తేడాతో కోల్పోయింది. ఈ సారి ఆ సీట్లను వదలకూడదని కమలనాథులు భావిస్తున్నారు. రెండో దశ సీట్లలో కాంగ్రెస్, వామపక్షాల ప్రాబల్యం ఏమాత్రం లేదని, తృణమూల్, బీజేపీల మధ్యే ప్రత్యక్ష పోటీ ఉందని పరిశీలకులు చెబుతున్నారు. ఇప్పటి వరకూ ఈ సీట్లలో తృణమూల్‌దే ఆధిపత్యం కొనసాగింది. బీజేపీ ఓట్ల శాతం పెరిగినా సీట్లు పరంగా పెద్దగా లబ్ధిపొందలేదు. అయితే ఈ సారి సీట్లు పెరుగుతాయని కమలం శ్రేణులు భావిస్తున్నాయి. ఇక్కడ తృణమూల్‌దే ఆధిక్యత అని పలు సర్వేలు చెబుతున్నా, ఒకటి రెండు సర్వేలు మాత్రం బీజేపీ 52 సీట్లు సాధిస్తాయని అంచనా వేశాయి. ప్రస్తుతం కోల్‌కతా, హౌరా, ఉత్తర-దక్షిణ 24 పరగణాలు, నదియా, హుగ్లీ, పూర్వ బర్ధమాన్ జిల్లాల్లో ఎన్నికలు జరగనున్నాయి. 2021 ఎన్నికల్లో తృణమూల్ 123 స్థానాల్లో విజయం సాధించగా, బీజేపీ కేవలం 18 స్థానాల్లో గెలుపొందింది. దక్షిణ బెంగాల్‌లో గెలవకుంటే సచివాలయమైన 'నబన్నా'కు మార్గం దొరకదన్న నానుడి ఉండడంతో అందరి దృష్టి తాజా ఎన్నికలపైనే ఉంది.

# ఏడుస్తూనే ఉండండి..

## నా పని చేసుకుంటూ పోతా: సీఎం రేవంత్

**మరో పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకుందామనుకున్నారు**
**అధికారం లాక్కున్నానని ఆ కుటుంబం పెడబొబ్బలు**
**శుక్రాచార్యుడు మారీచ, సుబాహులను వదిలాడు**
**ఫ్యూచర్ సిటీని సింగపూర్, టోక్యోల రేంజ్‌కి తీసుకెళ్తా**
**భూసేకరణలో తప్పులుంటే దిద్దుకుంటాం**
**రైతులూ భూములపై లీగల్ చిక్కుల్లోకి వెళ్లొద్దు**
**ఇప్పుడు తీసుకుంటే ఎకరాల్లో కొనుక్కోగలరు**
**పరిహారం ఆలస్యమైతే గజాల్లో కూడా కొనలేరు**
**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు**
**ఫ్యూచర్ సిటీ కమిషనరేట్‌కు శంకుస్థాపన**



**రంగారెడ్డి**
ఫ్యూచర్ సిటీ భవిష్యత్ తరాలకు వరమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచంలోని ఆదర్శ నగరాలతో పోటీపడేలా నిర్మిస్తున్నామని తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధులందరూ ఈ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. రంగారెడ్డి జిల్లా మీర్ఖాన్‌పేట్‌లో ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఇదే సందర్భంగా మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ భవనం, అక్టోపస్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, కుత్బుల్లాపూర్ డీసీపీ కార్యాలయాలను రిమోట్ పద్ధతిలో ప్రారంభించారు. గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికీ శంకుస్థాపన చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఏ నగరానికీ లేని సదుపాయాలు, మౌలిక వసతులు హైదరాబాద్‌కు ఉన్నాయని దీంతో ఇక్కడ అభివృద్ధి శరవేగంగా జరుగుతోందని చెప్పారు. భారత్ ఫ్యూచర్ సిటీని సింగపూర్, టోక్యో, న్యూయార్క్‌ల్లా అద్భుతమైన నగరంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టేందుకు ఫార్చ్యూన్-500 కంపెనీలు భారీ పెట్టుబడులతో ముందుకు వస్తున్నాయని తెలిపారు. ఫ్యూచర్ సిటీని మేడ్చల్ లేదా పటాన్‌చెరు వైపు కట్టాలని కూడా కొందరు కోరారని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. ఈ ప్రాంతం మీదుగానే తాను తన ఊరికి వెళ్తానని, అందుకే ఇక్కడే ఫ్యూచర్ సిటీని ఎంపిక చేశానని తెలిపారు. గత ప్రభుత్వం ఇక్కడ కాలుష్య కారక పరిశ్రమలు పెట్టేందుకు నిర్ణయించిందని, ప్రజల జీవితాల్లో చీకట్లు ఉండకూడదనే ఉద్దేశంతో అద్భుత నగర నిర్మాణానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. పడనోళ్లు, నచ్చనోళ్లు కడుపు నొప్పితో ఎద్దేవా మాటలు మాట్లాడుతున్నారని సీఎం చెప్పారు. మీరు ఏడ్చుకుంటూనే ఉండండి.. నేను చేసుకుంటూనే పోతానే ఉంటా అని విపక్షాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అధికారం పోయిందని కేసీఆర్ కుటుంబం పెట్టే పెడబొబ్బలు తన చెవులో సంగీతం వినిపించినట్లు ఉంటుందని చెప్పారు. ఇంకో 10, 20 ఏళ్లు రాష్ట్రాన్ని దోచుకుందామని కలలు కన్నారని, అర్థంతరంగా రైతు బిడ్డ వచ్చి గుంజుకుపోయాడనే బాధ కేసీఆర్ కుటుంబంలో ఎక్కువైందని వ్యాఖ్యానించారు. లోక కళ్యాణం కోసం ఎవరైనా యాగాలు చేస్తుంటే శుక్రాచార్యుడు మారీచుడు, సుబాహుడనే రాక్షసులను ఊరి మీదకు వదిలి యాగాల్లో రక్తం, మాంసాలు వేయించి అడ్డుకునే వాడని వ్యాఖ్యానించారు. ఫామ్‌హౌస్‌లో ఉన్న శుక్రాచార్యుడు ఇద్దరిని జనంలోకి వదిలాడని కేటీఆర్, హరీశ్‌లను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధిలో భాగంగా నష్టపోతున్న రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని సీఎం తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు ఎప్పుడూ రైతులకు అందుబాటులో ఉంటారని చెప్పారు. మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని అధికారులకు సూచించారు. రైతులు సహకరిస్తే ప్రపంచంలోనే అద్భుతమైన నగర నిర్మాణానికి వేగంగా అడుగులు పడతాయని చెప్పారు. న్యాయపరమైన వివాదాలకు వెళ్లొద్దని రైతులను కోరారు. రైతులకు మర్యాద ఇచ్చి గౌరవించాలని అధికారులకు చెప్పారు. సమస్య తెగని పరిస్థితి వస్తే తన దృష్టికి తేవాలని ఆదేశించారు. భూసేకరణలో నాడు దేవేందర్‌గౌడ్ చొరవవల్లే రంగారెడ్డి జిల్లాకు ఇన్ని ప్రాజెక్టులు వచ్చాయని గుర్తు చేసుకున్నారు. ఏనాటికైనా భూమి ప్రభుత్వపరం అవుతుందని, భూసేకరణ వాయిదా వేయడం వల్ల రైతులే నష్టపోతారని చెప్పారు. పరిహారం తీసుకుని వేరే ప్రాంతాల్లో భూములు కొంటే రైతులకు ఎలాంటి నష్టం ఉండదని అన్నారు. వాయిదా వేస్తే ఎకరాల్లో కొనాల్సిన వాళ్లు గజాల్లో కూడా కొనలేని స్థితి ఎదురవుతుందని హితవు చెప్పారు.

# డేటా కేరాఫ్‌గా వైజాగ్

## గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన

**మన గడపలోకి గూగులమ్మ**
**ఏపీని వెతుక్కొంటూ వచ్చిన సెర్చ్ ఇంజన్**
**గూగుల్ క్లౌడ్ ఏఐ హబ్ దేశానికి గ్రోత్ ఇంజన్**
**2028 సెప్టెంబరు 28 నాటికి డేటా సెంటర్**
**అదానీ, భారతీ టెల్, గూగుల్ కలిస్తే సాధ్యమే**
**ప్రాజెక్టును 8 నెలల్లోనే లోకేశ్ సాధించారు**
**ఏఐ సేవకుడితోనూ మంత్రి పోటీ పడగలరు**
**ఉత్తరాంధ్రలో ఇక రివర్స్ వలసలు చూస్తాం**
**ఉద్యోగాల కోసం అందరూ ఇక్కడికే వస్తారు**
**గూగుల్ డేటా సెంటర్ భూమిపూజలో సీఎం**




**అమరావతి, ఏప్రిల్ 28**
విశాఖ గూగుల్ క్లౌడ్ ఏఐ హబ్ దేశానికి గ్రోత్ ఇంజన్ కానుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. "ప్రపంచం కొత్త అంశం తెలుసుకోవాలనుకుంటే, గూగుల్‌ను వెతుకుతుంది. కానీ, గూగుల్ తన డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు విశాఖను వెతుక్కుంటూ వచ్చింది." అని సీఎం వ్యాఖ్యానించారు. అదానీ, భారతీటెల్, గూగుల్ కలిస్తే సెప్టెంబరు 28, 2028 నాటికే డేటా సెంటర్ పూర్తవుతుందన్న నమ్మకం తనకుందని చంద్రబాబు అన్నారు. విశాఖ తుర్లవాడలో గూగుల్ డేటా సెంటర్‌కు కేంద్రమంత్రులు అశ్వినీ వైష్ణవ్, శ్రీనివాస వర్మ, పెమ్మసాని చంద్రశేఖర్, కింజరాపు రామ్మోహననాయుడు, గూగుల్ గ్లోబల్ ఇన్‌ఫ్రా క్లౌడ్ వైస్ ప్రెసిడెంట్ బికాస్ కొలే, ఐటీ శాఖమంత్రి లోకేశ్‌తో కలిసి చంద్రబాబు మంగళవారం భూమిపూజ చేశారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటులో ప్రధాని మోదీ సంపూర్ణ సహకారం అందించారని, ఇప్పుడే ఈ వేదిక నుంచే ఆయనను సెంటరు ప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తున్నానని సీఎం అన్నారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల్లోపు పోలవరం పూర్తవుతుందని, ఆ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి మోదీని ఆహ్వానిస్తానని తెలిపారు. 60 రోజుల్లో అనకాపల్లికి గోదావరి జలాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. "గూగుల్ డేటా సెంటర్ శంకుస్థాపనతో రాష్ట్రంలో టెక్నాలజీ రంగంలో కొత్త శకానికి శ్రీకారం చుట్టాం. రాష్ట్ర చరిత్రలో 2026 ఏప్రిల్ 28 సువర్ణాక్షరాలతో నిలిచిపోతుంది. 2025 సెప్టెంబరులో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటూ గూగుల్‌ను మంత్రి లోకేశ్ కోరారు. ఆ వెంటనే గూగుల్ సమ్మతిని తెలిపింది. ఈ సమాచారాన్ని ప్రధాని నరేంద్రమోదీకి చెప్పిన వెంటనే, ఆయన తన సహకారం అందించడానికి ముందుకొ చ్చారు. గూగుల్ ఇండియాకు వస్తానంటే, కావాల్సినంత సహకారాన్ని అందిద్దామని మోదీ హామీఇచ్చారు. ఈమేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గూగుల్ డేటా సెంటర్‌కు అవసరమైన మార్గదర్శకాలన్నింటినీ సరళతరం చేశారు. లోకేశ్ తొలిసారి గూగుల్‌ను సందర్శించినప్పుడు విశాఖకు గూగుల్ వస్తుందని ఎవరూ ఊహించలేదు. కానీ, గత ఏడాది సెప్టెంబరులో సంప్రదింపులు మొదలు పెట్టిన ఎనిమిది నెలల్లోనే ఏకంగా డేటా సెంటర్‌కు శంకుస్థాపన జరిగింది. కార్యదక్షత, వేగాన్ని చూశాక, నాకు లోకేశ్‌పై విశ్వాసం కలిగింది. రాష్ట్రంలో 90 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ అందుబాటులో ఉంది. ఎనర్జీ, వైద్యం, భూగర్భ జలాలు, సాగునీటి వినియోగంపై గూగుల్ సహకారాన్ని కోరుతున్నాం." అని సీఎం అన్నారు. "సీఎంవోలోని నలుగురు కార్యదర్శులతోపాటు కొత్తగా ఏఐ అసిస్టెంట్‌ను నియమిస్తాం. అయితే, ఆ ఏఐ సేవకునికి దీటుగా మంత్రి లోకేశ్ పని చేస్తారన్న నమ్మకం నాకుంది. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్‌కు గూగుల్ క్లౌడ్ సహకారం తీసుకుంటాం. గూగుల్ రావడంతో విశాఖలో సాంకేతికవిద్య అభ్యసించిన వారికి స్థానికంగానే ఉద్యోగాలు లభించనున్నాయి. ఈ ఏడాది జూన్ ఒకటో తేదీన విశాఖ రైల్వేజోన్‌కు నోటిఫికేషన్ వస్తుంది." అని చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ లోని యూఎస్ కాన్సులేట్ జనరల్ లారా విలియమ్స్, భారతీ ఎంటర్‌ప్రైజెస్ వైస్ చైర్మన్ రాకేశ్ భారతీ మిత్తల్, రాష్ట్ర మంత్రులు గుమ్మడి సంధ్యారాణి, వంగలపూడి అనిత తదితరులు పాల్గొన్నారు.

## నమోదైన దొంగ ఓట్లను గుర్తించండి: కేటీఆర్



**హైదరాబాద్, ఏప్రిల్ 28**
కాంగ్రెస్, బీజేపీలు ఇప్పటికే నమోదు చేయించిన డబుల్, దొంగ ఓట్లను గుర్తించి వాటిని తొలగించేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణలో దొంగ ఓట్లు నమోదు కాకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో హైదరాబాద్ జిల్లా పార్టీ నేతలతో సమావేశమైన ఆయన.. ఎన్నికల సంఘం సర్ పేరిట చేపట్టనున్న ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంపై చర్చించారు. నగరంలో ఏ ఒక్క వ్యక్తి కూడా తన ఓటు హక్కును కోల్పోకుండా చూడాలని సూచించారు. కాగా, విద్యార్థి స్వచ్ఛంద సంస్థ స్ట్రీట్ కాజ్ సేవలు అభినందనీయమని కేటీఆర్ అన్నారు బంజారాహిల్స్‌లో నిర్వహించి న సదస్సులో ఆయన పాల్గొన్నారు. సంస్థ ఆవిర్భవించి 17 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా.. కేటీఆర్ రూ.17లక్షల విరాళాన్ని ప్రకటించారు. మరోవైపు.. సర్ కార్యక్రమంపై ముందుగా ప్రజల్లో విస్తృత ప్రచారంతో అవగాహన కల్పించాలని, బీఆర్ఎస్ నేతలు వినోద్‌కుమార్, రావుల చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డిని కోరారు. మంగళవారం సీఈఓ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం సమర్పించారు.

## రైల్వేస్టేషన్‌ల అప్రోచ్ రోడ్లను విస్తరించండి

**సీఎం రేవంత్‌కు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విజ్ఞప్తి**



**హైదరాబాద్, ఏప్రిల్ 28**
సికింద్రాబాద్, చర్లపల్లి రైల్వేస్టేషన్‌ల నుంచి ప్రయాణికులు సులభంగా రాకపోకలు సాగించడానికి వీలుగా అప్రోచ్ రోడ్లను విస్తరించాలని సీఎం రేవంత్‌కు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం రేవంత్‌కు కిషన్‌రెడ్డి ఈ మేరకు లేఖ రాశారు. చర్లపల్లి రైల్వేస్టేషన్‌లో పార్కింగ్ తదితర అవసరాల కోసం స్టేషన్‌కు ఇరువైపులా అవసరమైన భూసేకరణను పూర్తి చేయాలని కోరారు. మరోవైపు, భవిష్యత్ రద్దీని దృష్టిలో పెట్టుకొని రూ.715 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో, అత్యాధునిక సౌకర్యాలతో నిర్మిస్తున్న సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఉత్తరం వైపు టెర్మినల్‌ను చేరుకోవడానికి ఇప్పుడు ఉన్న రహదారి చాలా ఇరుకుగా ఉందని, దీన్ని కూడా విస్తరించాలని విజ్ఞప్తి చేశారు. ఆల్ఫా హోటల్ నుంచి రేతిఫైల్ బస్టాండ్ వరకు ఉన్న రహదారిని 120 అడుగుల వెడల్పుతో విస్తరించాలని కోరారు. ఈ అంశంపై గతంలో ఉత్తరం రాసినా.. ఇప్పటివరకూ పనులు ప్రారంభం కాలేదని సీఎం రేవంత్‌కు గుర్తు చేశారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## కొత్త డీజీపీ సీవీ ఆనంద్


**ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్.. రేపు శివధర్‌రెడ్డి పదవీ విరమణ**



**హైదరాబాద్, ఏప్రిల్ 28**
రాష్ట్ర నూతన డీజీపీగా 1991 బ్యాచ్ కు చెందిన ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. యూపీఎస్సీ ఎంప్యానెల్ నివేదిక ప్రకారం సీవీ ఆనంద్‌ను పూర్తి స్థాయి డీజీపీగా నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రస్తుత డీజీపీ శివధర్‌రెడ్డి గురువారం పదవీ విరమణ చేయనున్నారు. ఆ తర్వాత సీవీ ఆనంద్ బాధ్యతలు స్వీకరిస్తారు. వాస్తవానికి శివధర్ రెడ్డిని డీజీపీగా నియమించడం యూపీఎస్సీ నియామక ప్రక్రియకు వ్యతిరేకంగా జరిగిందని కొందరు సుప్రీంకోర్టులో కేసు వేయడంతో యూపీఎస్సీ నియమాల ప్రకారం జాబితా రూపొందించాలని రాష్ట్ర ప్ర భుత్వాన్ని కోర్టు ఆదేశించింది. ఈ మేరకు ప్రభుత్వం సీనియర్ ఐపీఎస్‌ల పేర్లతో కూడిన జాబితాను పంపించగా.. సీవీ ఆనంద్, వినాయక్‌ప్రభాకర్ ఆప్టే, సౌమ్యామిశ్రాల పేర్లను షార్ట్ లిస్టు చేసి యూపీఎ?సీ ప్రభుత్వానికి తిరిగి పంపింది. వీరిలో ఆనంద్‌ను ప్రభుత్వం ఎంపిక చేసింది. కొత్త డీజీపీగా సీవీ ఆనంద్‌ను ప్రభుత్వం నియమించనున్నట్లు తొలుత 'ఆంధ్రజ్యోతి' వెల్లడించిన విషయం తెలిసిందే.

## భానుడి భగభగలు


**నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో అత్యధికంగా 45.9 డిగ్రీల ఉష్ణోగ్రత**
**ఆదిలాబాద్ జిల్లాలో రెడ్ అలర్ట్ జారీ**
**రాష్ట్రంలో వడదెబ్బకు ముగ్గురు మృతి**



**హైదరాబాద్, ఏప్రిల్ 28**
రాష్ట్రంలో భానుడి భగభగలు కొనసాగుతున్నాయి. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలో, నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం కొరట్‌పల్లిలో అత్యధికంగా 45.9 ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్ జిల్లాలో వరుసగా మూడు రోజులుగా 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో అధికారులు రెడ్ అలర్ట్ ప్రకటించారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గోదూర్‌లో 45.8 డిగ్రీలు నమోదైంది. మిగతా జిల్లాల్లో కూడా ఉష్ణోగ్రతలు 43 నుంచి 45 డిగ్రీల మధ్య నమోదయ్యాయి. పలుచోట్ల 45 డిగ్రీలు కూడా దాటింది. గ్రేటర్ హైదరాబాద్‌లో ఎండ తీవ్రతకు రహదారులపై వాహనాల రద్దీ తగ్గింది. గ్రేటర్ పరిధిలో మరో రెండు రోజుల పాటు సాయంత్రం, రాత్రి సమయంలో ఈదురు గాలులతో అక్కడక్కడ తేలికపాటి జల్లులు కురవచ్చని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రాష్ట్రంలో వడదెబ్బకు ముగ్గురు మృతిచెందారు. కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం రాజీవ్‌గాంధీ నగర్‌కు చెందిన ఆటోడ్రైవర్ భూక్యా రవి(35), కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం ఇబ్రహీంపేటకు చెందిన తిప్ప నర్సింలు (30), హైదరాబాద్ ఎర్రగడ్డలో ప్యారాలాల్ (45) అనే యాచకుడు వడదెబ్బకు గురై చనిపోయారు. నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలం చాకలిగుడిసెలు గ్రామంలో పసుపులేటి మణెమ్మ (50) అనే మహిళ పిడుగుపాటుకు గురై మృతిచెందింది.


# రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ నిల్వలు, సరఫరా సమృద్ధిగా ఉన్నాయి

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 28:**




రాష్ట్రంలో పెట్రోల్,డీజిల్ నిల్వలు, సరఫరా సమృద్ధిగా ఉన్నాయని, వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇంధన నిల్వలు, సరఫరాను క్రమం తప్పకుండా క్షేత్ర స్థాయి అధికారులు, పెట్రోల్ కంపెనీల ప్రతినిధులతో పర్యవేక్షిస్తున్నట్టు పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర గారు ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు అనవసరంగా ఆందోళన చెందవద్దని చెప్పారు.

# స్వీయ గణనలో గద్వాల జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ముందడుగు



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (ఏప్రిల్ 28)**

జోగులాంబ గద్వాల్ జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జనగణన 2027లో భాగంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ స్వయంగా ఆన్‌లైన్‌లో తన వివరాలను నమోదు చేసుకున్నారు. ప్రజలు కూడా డిజిటల్ స్వీయ గణనను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ నెల 26 నుంచి మే 10 వరకు స్వీయ గణనకు అవకాశం ఉందని, కేవలం 15 నిమిషాల్లో వివరాలు నమోదు చేయవచ్చని తెలిపారు. వివరాలు నమోదు చేసిన తర్వాత ఇచ్చే సెల్ఫ్ ఎన్యూమరేషన్ ఐడి (ూజు×ణ)ను ఎన్యూమరేటర్లకు చూపిస్తే సరిపోతుందని చెప్పారు. ప్రజలు ఖచ్చితమైన వివరాలు నమోదు చేయాలని, అందరి సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని కలెక్టర్ భరోసా ఇచ్చారు.

# నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

**అభ్యర్థులు హాల్ టికెట్ లోని సూచనలను పక్కాగా పాటించాలి**

**సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.**



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (ఏప్రిల్ 28)**

జోగులాంబ గద్వాల జిల్లాలో నీట్ పరీక్షను ఎలాంటి చిన్న తప్పిదం కూడా లేకుండా జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు.మే 3వ తేదీన నిర్వహించనున్న నీట్ పరీక్షకు సంబంధించి మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో మొత్తం 936 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు చెప్పారు. జిల్లా కేంద్రంలో నీట్ నిర్వహించే నాలుగు పరీక్ష కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని గతేడాది మాదిరే పరీక్షలను సజావుగా నిర్వహించాలన్నారు.అభ్యర్థులు హాల్ టికెట్ లోనీ నిబంధనలను పూర్తిగా అధ్యయనం చేసి అందుకు అనుగుణంగా పరీక్ష రాసేందుకు రావాలని సూచించారు.ఆయా కేంద్రాల్లో విధులు నిర్వహించే అధికారులు సిబ్బందికి విధిగా గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు ప్రతి కేంద్రంలో సిఎస్ అబ్జర్వర్లు ఇతర సిబ్బందితోపాటు తహసిల్దార్ స్థాయి అధికారులు ఎస్సై ఒక గన్మెన్ నలుగురు కానిస్టేబుల్స్‌తో కూడిన పోలీసులు విధులు నిర్వహించాలన్నారు. ఆయా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఉండాలన్నారు.జిల్లా స్థాయిలో ఆపరేషన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.అన్ని పరీక్ష కేంద్రాల వద్ద విద్యుత్ సౌకర్యం సీసీ కెమెరాలు తాగునీరు పారిశుద్ధ్యం తదితర అన్ని ఏర్పాట్లు ఉండాలని ఆదేశించారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునేందుకు ఆర్టీసీ తరఫున సకాలంలో బస్సులను నడపాలన్నారు. దివ్యాంగ అభ్యర్థులకై అవసరమైన ఏర్పాట్లు చేయాలని ప్రాథమిక వైద్యం అంబులెన్స్ ఫైర్ వాహనాలను అందుబాటులో ఉంచాలన్నారు ఎంతో ప్రాధాన్యతతో కూడిన నీట్ పరీక్షను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు అదనపు ఎస్పీ శంకర్ ఆర్డీవో శ్రీనివాసరావు నీట్ సిటీ కోఆర్డినేటర్ దేవేందర్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి

**ప్రతి కేసులో నాణ్యమైన ధర్యాప్తు చేసి, బాధితులకు అండగా నిలవండి**

**రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, ఆన్లైన్ మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి.**

**మంత్లీ క్రైమ్ రివ్యు మీటింగ్ లో భాగంగా అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ. శ్రీ టి శ్రీనివాసరావు, ఐపియస్**




**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (ఏప్రిల్ 28)**

జోగుళాంబ గద్వాల జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మంత్లీ క్రైమ్ రివ్యూ మీటింగ్‌లో నేరాల నియంత్రణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు జరిపి బాధితులకు పూర్తి న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఐపీఎస్ అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.అదే సమయంలో రోడ్డు ప్రమాదాలు ఆర్థిక నేరాలు,ఆన్‌లైన్ మోసాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని సర్కిల్స్ పోలీస్ స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసులు దర్యాప్తు నాణ్యత నేరాల నియంత్రణ అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించి ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండేలా చూసి నేరస్తులకు తప్పనిసరిగా శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని బాధితులకు న్యాయం చేయడం పోలీసుల ప్రథమ కర్తవ్యమని అని అన్నారు కేసుల విచారణలో జాప్యం లేదా నిర్లక్ష్యం అసలు సహించబోమని హెచ్చరిస్తూ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని స్పష్టం చేశారు ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించేందుకు పెట్రోలింగ్‌ను మరింత బలోపేతం చేసి బ్లూ కోల్ట్స్ వాహనాల ద్వారా ఎల్లప్పుడూ విజిబుల్ పోలీసింగ్ ఉండేలా చూడాలని ఆదేశించారు అదేవిధంగా రోడ్డు ప్రమాదాలు ఆర్థిక నేరాలు ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ముఖ్యంగా సైబర్ నేరాల నివారణకు గ్రామ స్థాయి వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు అక్రమ గంజాయి రవాణా మట్కా జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాల వ్యవస్థను విస్తరించి అవి నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలన్నారు దొంగతనాల కేసుల్లో ఆధునిక సాంకేతికతను వినియోగించి లాంగ్ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి దొంగిలించిన సొత్తును బాధితులకు అందించేందుకు కృషి చేయాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువ ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు మండల కేంద్రాల్లో ట్రాఫిక్ నియంత్రణను మెరుగుపరచి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని మద్యం సేవించి వాహనం నడిపే వారిపై కఠినంగా కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో పోలీసింగ్‌ను బలోపేతం చేస్తూ విలేజ్ పోలీస్ అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకమై సామాజిక సమస్యలను తెలుసుకోవాలని ముందస్తు సమాచారాన్ని సేకరించాలని సూచించారు. ఎస్‌హెచ్‌ఓలు తమ పరిధిలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి స్థానిక సమస్యలను గుర్తించాలని గ్రామ సభల తీర్మానాల అమలును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు.అదనంగా ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు నిర్వహించ బడుతున్న చైల్డ్ అండ్ ఉమెన్ సేఫ్టీ వీక్ కార్యక్రమాలను ప్రతి మండలంలో సమర్థవంతంగా నిర్వహించాలని డ్రగ్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్స్ ద్వారా యువత మరియు ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కె.శంకర్ డీఎస్పీ గద్వాల వై. మొగిలయ్య సర్కిల్ ఇన్స్పెక్టర్లు ఎస్సైలు జిల్లా పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప స్వామి జన్మనక్షత్ర వేడుకలు

**పంచామృత అభిషేకాలు, అన్నదానం భక్తుల నామస్మరణతో మార్మోగిన ప్రాంగణం**

**మణుగూరు ,ఏప్రిల్ 27(మీడియా టుడే):**

శ్రీ హరిహర సుతుడు అయ్యప్ప స్వామి జన్మనక్షత్రం సందర్భంగా మణుగూరులోని అశోక్ నగర్‌లో అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఐక్య అయ్యప్ప గురు పీఠాల గురుస్వాములు పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు.అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి పంచామృతాలతో అభిషేకం చేసి ప్రత్యేక అలంకరణ చేశారు. హోమం, అష్టద్రవ్య ఫలాభిషేకం, పుష్పార్చన వంటి పూజలు నిర్వహించారు. "స్వామియే శరణం అయ్యప్ప" నామస్మరణతో ప్రాంగణం మార్మోగింది.వేడుకల్లో భాగంగా గురుస్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భజనలు, భక్తి గీతాలు ఆలపించారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి, ఎండల దృష్ట్యా మజ్జిగ పంపిణీ చేశారు.ఈ పూజా వేడుకలలో సమితి సింగారం సర్పంచ్ ఉప సర్పంచ్ కలిబోయిన మాధ వరావు, గాండ్ల సురేష్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు



నిర్వహించారు అనంతరం మధ్యాహ్నం (మహా భిక్ష) అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సతీష్ గురుస్వామి మాట్లాడుతూ, ప్రతి నెల అయ్యప్ప జన్మనక్షత్రం రోజున గురు పీఠాల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి పిఆర్ఓ మధుసూదన్ సేవలు**

# మరువలేనివి మధుసూదన్ సంతాప సభలో టిజే ఎఫ్ నేతలు




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**


డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పిఆర్ ఓ మధుసూదన్ సేవలు మరువలేనివని, పత్రిక రంగంలో జర్నలిస్టుగా మారగాని మధుసూదన్ తనకంటూ ఒక గుర్తింపు సంపాదించుకున్నారని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టిజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం మారగాని మధుసూదన్ సంతాప సభ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన సభలో చిర్రా రవి, వెన్నబోయిన సాంబశివరావు లు మాట్లాడారు.ఖమ్మం జిల్లాలో ఆంధ్రజ్యోతి బ్యూరో గా అదేవిధంగా వివిధ దినపత్రికలలో మధుసూదన్ పని చేశారని, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పిఆర్ఓ ప్రస్తుతం విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మృతి చందడం బాధాకరమని అన్నారు. మధుసూదన్ మృతి జర్నలిస్టు సమాజానికి తీరని లోటని, ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ సందర్భంగా మధుసూదన్ చిత్రపటం వద్ద జర్నలిస్టులు పుష్పగుక్షాలు ఉంచి ఘన నివాళులు అర్పించి సంతాపాన్ని తెలియజేసి ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, వనం నాగయ్య, ప్రెస్ క్లబ్ కోశాధికారి విక్కీ గోపి, ఉపాధ్యక్షులు రేపాక యాదిగిరి , పులి శ్రీను, వర్కింగ్ సెక్రెటరీ వెంకట్ రెడ్డి , సహాయ కార్యదర్శి మూలా జీవన్ రెడ్డి, రోసి రెడ్డి, మోదుగు శ్రీధర్, ఆర్. కే. , ప్రసాద్, ప్రచార కార్యదర్శి నల్లమోతు శ్రీను, బోడ పట్ల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఖబడ్దార్ ఒంటెద్దు నరసింహారెడ్డి

**మంత్రి ఉత్తమ్ పై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు**

**చిలుకూరు :-ఏప్రిల్ 28(మీడియా టుడే )**

వార్డు మెంబర్‌గా కూడా గెలవలేని నువ్వు, దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో పనిచేసి, నేడు రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న మంత్రివర్యులు శ్రీ నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి స్థాయిని విమర్శిస్తావా? నీ స్థాయి తెలుసుకుని మాట్లాడు! హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో మంత్రి గారిపై ఒంటెద్దు నరసింహారెడ్డి చేసిన నిరాధారమైన, అసత్య ఆరోపణలను చిలుకూరు మండల పార్టీ అధ్యక్షులు కీత వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు.




**హెచ్చరిక:**

**అవాకులు చవాకులు మానుకో:**

రాజకీయ ఉనికి కోసం అబద్ధాలు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు.

**అభివృద్ధిని చూసి ఓర్వలేకే:**

హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల అభివృద్ధి కోసం మంత్రి గారు చేస్తున్న కృషిని చూసి ఓర్వలేకనే ఇలాంటి కుట్రలు చేస్తున్నారు.

**బహిరంగ క్షమాపణ చెప్పాలి:**

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.రాజకీయ లాభాల కోసం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు. అభివృద్ధికి అడ్డుపడే ఇలాంటి శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**ఇట్లు**

కీతా వెంకటేశ్వర్లు చిలుకూరు మండల పార్టీ అధ్యక్షులు

పింద్రాతి హనుమంతరావు చిలుకూరు మండల పార్టీ జనరల్ సెక్రటరీ

# బాలికలు విద్యతో ముందుకు సాగాలి

**- సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి - కలెక్టర్ అంకిత్**

**- పిల్లల భద్రత వారోత్సవం - బాల్యవివాహాల నివారణపై ప్రతిజ్ఞ**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్28(మీడియా టుడే):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా పిల్లల భద్రత వారోత్సవాల సందర్భంగా టేకులపల్లి తహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలికలు విద్యపై దృష్టి సారించి తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. క్రమశిక్షణతో ముందుకు సాగుతూ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. వేసవి సెలవులను సృజనాత్మకంగా వినియోగిస్తూ సింగింగ్, పెయింటింగ్, డ్రాయింగ్ వంటి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు.మొబైల్ ఫోన్ వినియోగంలో జాగ్రత్తలు పాటిస్తూ సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, సమయాన్ని కెరీర్ అభివృద్ధికి వినియోగించాలని సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.కిశోర బాలికల అవగాహన సదస్సులో డ్రగ్స్ దుష్ప్రభావాలు, వ్యక్తిగత భద్రత, ఆరోగ్య పరిరక్షణపై వివరించారు. ఈ వయస్సులో శారీరక, మానసిక మార్పులు ఎదురవుతాయని, తల్లిదండ్రులు పిల్లలపై పర్యవేక్షణ వహించాలని సూచించారు.బాల్యవివాహాల నివారణపై “బాల్య వివాహం -- బ్రతుకు ఆగం” గోడపత్రికను ఆవిష్కరించి, పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు. సఖి వన్ స్టాప్ సెంటర్ మొబైల్ అవగాహన కేంద్రాన్ని పరిశీలించి సేవలపై అవగాహన కల్పించారు.పిల్లల భద్రత కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1098 పోస్టర్‌ను ఆవిష్కరించి, అవసరమైనప్పుడు వినియోగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి స్వర్ణలత లెనీనా, తహసీల్దార్ వీరభద్రం, మండల అధికారులు, అంగన్వాడీ సిబ్బంది, వైద్య శాఖ అధికారులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## జాబితాపూర్ ధర్మారంలో వరి దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 28 మీడియా టుడే.**
రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని జగిత్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి అన్నారు. జాబితాపూర్ ధర్మారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జాబితాపూర్, ధర్మారం,గ్రామాల్లో వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను నారాయణ రెడ్డి, సర్పంచులు, ఫోన్ శెట్టి మహేష్, పరమల సుమలత మల్లేష్ రైతులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు కలుగకుండా గ్రామాల్లోనే దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర కల్పిస్తుందన్నారు.రైతులకు పంట పెట్టుబడి సహాయంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గత ప్రభుత్వం కంటే పెంచి రైతు భరోసా ఇస్తున్నామని తెలిపారు.వ్యవసాయ రంగాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. జగిత్యాల నియోజకవర్గం అభివృద్దే ధ్యేయంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నిధులు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని వివరించారు.నియోజకవర్గానికి అధిక నిధులు తీసుకువస్తూ గ్రామాల్లో రోడ్లు,బిల్డింగులు ,ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం చేస్తున్నారని చైర్మన్ తెలిపారు.కార్యక్రమంలో సర్పంచులు ఫోన్ శెట్టి మహేష్, పరమల సుమలత మల్లేష్, ఉపసర్పంచ్ లు డీకొండ ప్రేమ్నాథ్, మారుశెట్టి లక్ష్మణ్,మాజీ



సర్పంచు అంకం మమత సతీష్, కార్యదర్శులు తిరుపతి రంజిత్ కుమార్, ఐకెపి నిర్వహకులు జయలక్ష్మి, ప్రమోద్, వార్డు సభ్యులు నవీన, శెట్టి లక్ష్మి రవి, రవీందర్, కళ్యాణి జలంధర్ గౌడ్, సంధ్య రాజు, మోటూరి సతీష్, సట్టా నరసయ్య, ముత్తునూరి రాయమల్లు, రాజుల గంగారం, బండారి సంజీవ్, కందుల లాస్య శేఖర్ గౌడ్, కోరేపు రాజ్ కుమార్, మేఘన, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



**మీడియా టుడే ప్రతినిధి:**
నారాయణ పేట మండలం సింగారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ సీ.హెచ్.ప్రియాంక పరిశీలించారు. కేంద్రానికి ఇంతవరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం వచ్చిందని, తేమ శాతం సరిగ్గా ఉంటుందా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తేమ శాతాన్ని ఆమె చెక్ చేశారు. నిన్న సాయంత్రం కురిసిన తేలిక పాటి వర్షానికి కేంద్రంలోని ధ్యానం ఏమైనా తడిసిందా అని ఆరా తీశారు. ధాన్యం సేకరణకు అవసరమైన తేమ శాతం కొలిచే యంత్రాలు, టార్పాలిన్లు, ఎలక్ట్రానిక్ కాంటాలు, గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచుకోవాలని, ఇంకా అవరమైన వాటి కోసం ఇండెంట్లు పెట్టి తెప్పించుకోవాలని ఆమె సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలింప చేయాలన్నారు. ఒకరిద్దరు రైతులతో మాట్లాడి కేంద్రానికి ఎప్పుడు వచ్చారు అని అడిగి తెలుసుకున్నారు ఎన్ని బస్తాల ధ్యానం తీసుకువచ్చారని వాకబు చేశారు. కేంద్రంలో కొనుగోలు చేసిన సన్న రకం, దొడ్డు రకం వడ్లను వేరువేరుగా నిల్వ చేసి మిల్లులకు తరలించాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న రైస్ మిల్లులు , కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలను ఆయా మిల్లులకు తరలించే ప్రక్రియ గురించి రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను కలెక్టర్ కు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీవో ఎన్. ప్రసాద్ రావు, అసిస్టెంట్ డీసీవో ఆంజనేయులు, సివిల్ సప్లై అధికారి సైదులు, స్థానిక సింగిల్ విండో కార్యాలయ సీ.వో. పళ్ళ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి వరి ధాన్యము కొనుగోళ్లకు ఏర్పాట్లు చేపట్టాలి

**అదనపు కలెక్టర్ ఎం. డెవిడ్**

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 28( మీడియా టుడే)**
జిల్లాలో యాసంగి వరి ధాన్యము కొనుగోళ్లకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని అదనపు కలెక్టర్ ఎం. డెవిడ్ అన్నారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు పై వ్యవసాయ శాఖ, సహకార శాఖ, పౌర సరఫరాల శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశానికి గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి దత్తారావు, జిల్లా సహకార శాఖ అధికారి బి మనోహర్, జిల్లా మేనేజర్ పౌర సరఫరాల శాఖ రజిత తో కలిసి అదనపు కలెక్టర్ ఎం, డెవిడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యాసంగి వరి ధాన్యము కొనుగోళ్లకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. సెర్ప్ ఆద్వర్యంలో 14 కొనుగోలు కేంద్రాలు సహకార శాఖ, ఆద్వర్యంలో 19 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. యాసంగి వరి ధాన్యం ఎ గ్రేడుకు క్వింటాలుకు 2389 రూపాయలు,, సాధారణ రకం ధాన్యం క్వింటాలుకు 2369 రూపాయల మద్దతు ధర , సన్న రకం వరి ధాన్యం క్వింటాలుకు బోనస్ 500 రూపాయలు ప్రభుత్వం ప్రకటించిందన్నారు. కొనుగోలు కేంద్రాలు విశాల ప్రదేశంలో ఉండేలాగా కొనుగోలు కేంద్రాలలో రైతులాకు ఇబ్బందులు లేకుండా నీడా, త్రాగు నీరు, ఓ. ఆర్. ఎస్ ప్యాకెట్లు, వెలుతురు, టార్పలిన్ కవర్లు, గన్నిబ్యాగులు అందుబాటులో ఉండేలా సిద్ధం చేసుకోవాలన్నారు.




ప్రస్తుతము వరి ధాన్యం కోతలు మొదలైందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్ళు చేపట్టాలన్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని తూకం వేసి వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలన్నారు. ధాన్యము కొనుగోళ్ళు పూర్తిగా ఓ పి ఎం ఎస్ విధానంలో ఉంటుందని తెలిపారు. రైతులు తాము పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి విక్రయించి మద్దతి ధర పొందేలా రైతులకు అవగాహన కలిగించాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్ళు చేపట్టాలన్నారు.ఈ సమావేశం లో కాగజ్ నగర్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు మనోహర్, వ్యవసాయ శాఖ అధికారులు, సహకార శాఖ, సెర్ప్ అధికారులు, సెంటర్ ఇంచార్జులు, పాల్గొన్నారు.

## గాజుల,తణుకు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 28 :**
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్య సమస్యలతో మరణించిన వారి కుటుంబ సభ్యులను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్ ,మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. హుజూరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాజుల వెంకటేశ్వర్లు తల్లి గాజుల కనకలక్ష్మి, వ్యాపారవేత్త తణుకు ఓంకారం సతీమణి తణుకు లక్ష్మి అనారోగ్య కారణాలతో ఒక రోజు వ్యవధిలోనే ఇద్దరు మరణించగా, విషయం తెలుసుకున్న డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం వారి కుటుంబాలను పరామర్శించారు.ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం వారి మరణాలకు గల కారణాలను తెలుసుకొని గాజుల వెంకటేశ్వర్లు, తణుకు ఓంకారాన్ని ఎమ్మెల్యే ఓదార్చారు. వారి మృతికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.ఎమ్మెల్యే వెంట మాజీ జడ్పీటీసీ,పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బస్వయ్యగౌడ్, పార్టీ కేశపట్నం గ్రామశాఖ అధ్యక్షుడు మొలంగూరి సదానందం, పార్టీ నాయకులు బండారు తిరుపతి, గొట్టె మధు, దుర్గం తిరుపతి, గొడిశాల ప్రవీణ్, ఆడెపు అజయ్, భూమ ప్రవీణ్, ఓదెలు తదితరులు ఉన్నారు.

## ఘనంగా 8వ వార్షికోత్సవ వేడుకలు



**నడిగూడెం, ఏప్రిల్ 28 ( మీడియా టుడే):**
నడిగూడెంలోని శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో మంగళవారం 8వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు స్వామివారి మూలవిరాట్లకు పంచామృతాలు పలరసాలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు కలశాలను గుడి చుట్టూ ప్రదర్శన నిర్వహించి కలశ స్థాపన చేశారు దేవాలయ పూజారి ఎస్బి వరదాచార్యులు ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు ఇటీవల దత్త పీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన భగవద్గీత కంఠస్థ పోటీల్లో బంగారు పతకాలు సాధించిన బొడ్ల మాధవి వందనకు శృతిలను శ్రీ కోదండరామ స్వామి దేవస్థానం కమిటీ తరఫున ప్రత్యేకంగా సత్కరించారుఈ కార్యక్రమంలో అధ్యక్ష ,కార్యదర్శులు భౌరిశెట్టి వెంకటరత్నం, కొండా వెంకట సత్యనారాయణ వందనపు సూర్య ప్రకాష్ రావు, మోహన్ రావు దయాకర్ వందనపు, ఎస్ ఎన్ మూర్తి, బుస్సా మహేష్, సత్యనారాయణ పాల్గొన్నారు

## కాంగ్రెస్ హాయంలోనే గ్రామాల అభివృద్ధి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి**

**మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 28:**



కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి అన్నారు. గత పంచాయతీ ఎన్నికల్లో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీ లను వారు మంగళవారం రోజు గారకుంట తండాలో గ్రామ సర్పంచ్ బాణోతు అరుణ రమేష్ నాయక్ తో కలిసి ఆయన పర్యవేక్షించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, స్థానిక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో గరిడేపల్లి మాజీ సర్పంచ్ బాణోతు సైదానాయక్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సురభి సైదులు, ఉప సర్పంచ్ గౌతమి సుధాకర్, వార్డు సభ్యులు జలేంధర్, జయరాం, ఝాన్సీ, గ్రామ పెద్దలు బాలు, భంగి, దేవ్లా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు






**జనగామ జిల్లా మీడియా టుడే ఏప్రిల్ 28:**
కొడకండ్ల మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలి వేంద్రాలను సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ ప్రారంభించారు. ముఖ్య కోడళ్ల వద్ద జన సంచారం ఉన్న ప్రదేశాలను గుర్తించి చలి వేంద్రాలను ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేశారు. జీపీ వద్ద, బస్ స్టాండ్ వద్ద, వ్యవసాయ మార్కెట వద్ద, బ్లాక్ ఆఫీస్ చౌరస్తా లో, ఎస్ బిఐ బ్యాంక్ వద్ద ఈ కేంద్రాలను ప్రారంభించారు. వీటి నీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పరి శుభ్రతను పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగ శేషాద్రి సూరి, ఉపసర్పంచ్ మొహమ్మద్ షన్న, కార్యదర్శి ఆంజనేయులు, ఎస్ బి ఐ మేనేజర్ శ్రీనివాస్,వార్డ్ సభ్యులు అందే అరుణ్ కుమార్,శివరాత్రి వెంకన్న, మార్గం వంశీ కృష్ణ,తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కలెక్టర్ ను కలిసి పుష్ప గుచ్ఛంను అందించిన నూతన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మార్మట్



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిది ఏప్రిల్ 28(మీడియా టుడే)**
సమీకృత కలెక్టరేట్ భవనంలోని కలెక్టర్ చాంబర్ లో ఇటివల జిల్లాకు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలుగా ప్రమోషన్ పై వచ్చిన యువరాజ్ మార్మట్ కలెక్టర్ హరితను కలిసి పుష్ప గుచ్ఛం అందించారు. అనంతరం తన చాంబర్ లో అదనపు కలెక్టర్ గా బాద్యతలు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంలో కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సంబంధాల అధికారి వై. సంపత్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్ కుమార్ అదనపు కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉపాధి హామీ పనులనీ సద్వినియోగం చేసుకోవాలి

### సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్



**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే ఏప్రిల్ 28:**
జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. మంగళ వారం రోజు మండల కేంద్రంలో ఉపాధి పనులను ఎంపీడీఓ నాగ శేషాద్రి సూరి తో కలిసి పరిశీలించారు. పని ప్రదేశంలో కూలీలకు కనీస సౌకర్యాలను ఏర్పాటు కు కృషి చేస్తామని అన్నారు. ప్రతి రోజూ తాగు నీరు, నీడ వసతి, మెడికల్ కిట్ అందుబాటులో ఉండేలా చూస్తామని తెలిపారు. అనంతరం కూలీలకు మజ్జిగ సరఫరా చేశారు.ఈ కార్యక్రమంలో జీపీ కార్యదర్శి ఆంజనేయులు, వార్డ్ సభ్యులు ఫీల్డ్ అసిస్టెంట్ జంగిలి సురేష్,ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్‌షిప్‌ల విడుదల కోసం సీఎం ఇంటికి ఏఐఎస్ఎఫ్ పాదయాత్ర





**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిది**
తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.8 వేల కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి వరకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారుఈ పాదయాత్రలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి. రాజు, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, రాజశేఖర్, ఏఐవైఎఫ్ జిల్లా కో-కన్వీనర్ బి. మహేష్ బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని, బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాలలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బకాయిలు విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## TMRIES ఆధ్వర్యంలో లీడర్‌షిప్ ఫర్ ఎక్సలెన్స్ అకౌంటబిలిటీ కార్యక్రమం

**తెలంగాణ మైనారటీస్ రెసిడెన్సియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ వైస్ చైర్మన్ ఢ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఫహీముద్దీన్ ఖురేషి**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 28:**
తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ (TMREIS) y□] LEAP -- లీడర్‌షిప్ ఫర్ ఎక్సలెన్స్ అకౌంటబిలిటీ కార్యక్రమంలో, గౌరవనీయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ మరియు TMREIS కార్యదర్శి బి.షఫియుల్లా సమక్షంలో ౧వీ=జు×ూ వైస్ చైర్మన్ ఢ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఫహీముద్దీన్ ఖురేషి ప్రిన్సిపాల్‌లను ఉద్దేశించి ప్రసంగించి, వారితో సంభాషించడం జరిగింది. క్యాంపస్‌లలో విద్యార్థులు సురక్షితంగా, గౌరవంగా, ప్రేరణతో ఉన్నారని భావించేలా చూడటం, మరియు ఏ విద్యార్థి కూడా మన సంస్థలను విడిచి వెళ్ళవలసి వస్తుందనే ఒత్తిడికి గురికాకుండా చూడటం ప్రతి ప్రిన్సిపాల్ బాధ్యత అని నొక్కి చెప్పారు. క్రమశిక్షణను పాటించడం, సమస్యలు ముదరకుండా నివారించడం, మరియు చిత్తశుద్ధితో, బాధ్యతాయుతంగా పనిచేయడం ద్వారా TMREIS మరియు ప్రభుత్వ ప్రతిష్టను నిలబెట్టడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.సమ్మిళిత మరియు నాణ్యమైన విద్య పట్ల అచంచలమైన నిబద్ధతతో రాష్ట్రవ్యాప్తంగా మైనారిటీ విద్యార్థులకు అవకాశాలను మెరుగుపరుస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి మరియు మన దార్శనిక నాయకుడు, గౌరవనీయ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని మొహమ్మద్ ఫహీముద్దీన్ ఖురేషి అన్నారు. మన టాపర్లు మరియు విజేతలందరికీ కూడా నేను అభినందనలు తెలియజేస్తున్నాను-మీరు కేవలం విజయవంతమైన విద్యార్థులే కాదు, మరెందరికో నిజమైన ఆదర్శప్రాయులు అని అన్నారు.

## వ్యవసాయంలో తక్కువ పెట్టుబడులతో ఎక్కువ దిగుబడులు పొందండి



**మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 28:**
తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమములో బాగంగా గరిడేపల్లి, మండల కేంద్రం లో గల రైతువేధిక వద్ద గౌరన గరిడేపల్లి గ్రామ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమములో (ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర ) వ్యవసాయ విశ్వ విద్యాలయం నుంచి డాక్టర్ సుకుమార్, గౌక్టర్ శ్రీనివాసరెడ్డి పాల్గొని రైతులకు సాగు పద్దతుల గురించి సలహాలు, సూచనలు ఇప్పటం జరిగింది.ఈ కార్ల క్రమములో భాగంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతు యూరియా మరియు ఇతర రసాయన ఎరువుల వాడకాన్ని గునీయంగా తగ్గించాలని, నేల ఆరోగ్యాన్ని కాపాడటానికి భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా మాత్రమే ఎరువులని వాడాలని తెలియచేయటం జరిగింది. అధేవిధముగా మార్కెట్లో ఆధిక రేటింగ్ మరియు దిగుబడిని ఇచ్చే వ్యవసాయ విశ్వ విధ్యాలయము నుంచి వచ్చిన సన్న రకంవరి రకం వంగాధాలు ధీూ-5204, తెలంగాణ సోనా, ఖచీవీ - 1638 వంటి రకాలు సాగు చేసుకోవాలని తెలియ చేయటం జరిగినది.ఈ కార్యక్రమములో సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ మాట్లాడుతు రైతులు ఒకేరకమైన పంటను వేయకుండా పప్పు దాన్యాలు, నూనె గింజలు మరియు కూరగాయల సాగు చేసుకోని. పచ్చిరొట్ట పంటల సాగు చెపట్టటము ద్వారా నేల సారాన్ని పెంపోందించుకోవాలని తెలియ చేశారు. ఈ కార్యక్రమములో మండల వ్యవసాయ అధికారి ప్రియతంకుమార్, విస్తరణాధికారులు, హేమ బందు, త్రివేణి, శారధ, రైతులు, చంద్రారెడ్డి కాకునూరి వెంకట్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, అఖిల్, కృష్ణ, నరేందర్, తతిధరులు పాల్గొన్నారు.,

## వేసవిలో త్రాగు నీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు

### జిల్లా కలెక్టర్: హరిత

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్28(మీడియా టుడే)**
జిల్లాలో వేసవిలో త్రాగు నీటికి ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హరిత అన్నారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయం లోని విడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జూమ్ మీటింగ్ ద్వారా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతి అధికారులు, పంచాయతి కార్యదర్శులు , మిషన్ భగిరత ఇంజినీరింగ్ అధికారులతో కలెక్టర్ విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో చేతి పంపులు, బోర్ వేల్స్ మరమ్మత్తులు, పైప్ లైన్ మరమ్మత్తులను వెంటనే చేపట్టాలన్నారు. మారుమూల గ్రామాలకు మిషన్ భగిరత నీరు అందని సమయంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. గ్రామ పంచాయతి ట్యాంకర్ ల ద్వారా త్రాగు నీరు అందించాలని కలెక్టర్ అన్నారు. గ్రామాలలో చేతి పంపులు ఎండిపోతే ప్రత్యామ్నాయంగా వ్యవసాయ బావులు, వ్యవసాయ పంపు సెట్లను గుర్తించి యజమానులతో సమన్వయం చేసుకోవాలన్నారు. గ్రామాలలోని ప్రతి ఇంటింటికి మిషన్ భగిరత అందేవిధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. త్రాగు నీటికి ఇబ్బందులు వున్నా గ్రామాలలో గ్రామ పంచాయతి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసి వాటి వివరాలను లాక్ బుక్ లో నమోదు చేయాలన్నారు. త్రాగు నీటి సమస్య ఏర్పడితే వెంటనే మిషన్ భగిరథ అధికారులకు సమాచారం అందించాలన్నారు. సర్పంచులు, వార్డు సభ్యులతో పంచాయతి కార్యదర్శులు సమన్వయం చేసుకోవాలన్నారు. గ్రామాలలో వీది దీపాలు పగలు పూట కూడా వేలుగుతున్నాయని వెంటనే ఆన్ ఆఫ్ స్విచ్చు బోర్డులు, ఏర్పాటు చేయాలన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర




సవరణ మ్యాపింగ్ కార్యక్రమమును వంద శాతం పూర్తి అయ్యేలా పంచాయతి కార్యదర్శులు బి ఎల్ ఓ లకు సహకరించాలన్నారు. జనాభ గణన లో భాగంగా స్వీయ గణన ప్రక్రియ పై గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించి స్వీయ గణన చేసుకునేల ప్రజలకు అవగాహన పర్చాలన్నారు. ఉపాది హామీ పని ప్రదేశాలలో త్రాగు నీరు, నీడ, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో వుండేలా పంచాయతి కార్యదర్శులు పర్యవేక్షించాలన్నారు. వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో చేపడుతున్న ఫార్మర్ రిజిస్ట్రి ప్రక్రియలో రైతులు తమ వివరాలను నమోదు చేసుకునేల వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమములో డి ఆర్ డి ఓ దత్తారావు , మిషన్ భగిరత ఈ ఈ సిద్దిక్, గ్రేడ్ ఈ ఈ రాకేష్, డి ఎల్ పి ఓ ఉమర్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంధన సరఫరాపై నిరంతర పర్యవేక్షణ అవసరం

**- కలెక్టర్ అంకిత్ - బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు**

**- ధాన్యం కొనుగోలు, ఎస్ఐఆర్ మ్యాపింగ్‌పై సమీక్ష.**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్28(మీడియా టుడే):**
జిల్లాలో పెట్రోల్, డీజిల్ వంటి ఇంధన సరఫరాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఇంధన సరఫరా, ధాన్యం కొనుగోలు, ఎస్ఐఆర్ మ్యాపింగ్ అంశాలపై సమగ్రంగా చర్చించారు.ఇంధన కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా వ్యవసాయ కార్యకలాపాల దృష్ట్యా రైతులకు అవసరమైన ఇంధనం అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. తహసీల్దారులు పెట్రోల్ బంకులను తరచూ తనిఖీ చేస్తూ స్టాక్, ఇండెంట్ వివరాలను పరిశీలించాలని ఆదేశించారు.పెట్రోల్, డీజిల్ బ్లాక్ మార్కెట్ విక్రయాలను అరికట్టాలని, అక్రమంగా అమ్మకాలు జరిపితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు ధాన్యం కొనుగోలు కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి, రైతులకు ఇబ్బందులు లేకుండా సదుపాయాలు కల్పించాలని సూచించారు. తేమ శాతం, బరువు కొలతలలో నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయాలని, సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించాలని తెలిపారు.ఎస్ఐఆర్ మ్యాపింగ్ పురోగతిని సమీక్షించి, ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయంతో డేటా ఖచ్చితత్వాన్ని నిర్ధారించాలని సూచించారు.ప్రజలకు, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు.

## కస్తూరిభా గాంధి విద్యాలయం గరిడేపల్లిలో కిషోర బాలికలకు గర్భధారణ చట్టాలపై అవగాహన కార్యక్రమం




**మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 28:**
గరిడేపల్లి మండల పరిధిలోని కస్తూరి భా గాంధీ స్కూల్ లో జిల్లా బాలల పరిరక్షణ విభాగం సూర్యాపేట జిల్లా వారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు బాలల చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో హుజుర్నగర్ ప్రాజెక్ట్ సీడీపీఓ శ్రీ లిఖిత గారు మాట్లాడుతూ విద్యార్థులకు బాలల హక్కులు, బాలలపై జరుగుతున్న నేరాలు, వాటి నివారణకు ఉన్న చట్టాలు కిశోర బాలికలకు గర్భధార గురించి వివరించారు. ప్రతి విద్యార్థి సురక్షితంగా మరియు గౌరవంగా జీవించే హక్కు కలిగి ఉంటారని తెలిపారు. బాలలపై జరిగే వేధింపులు, బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు వంటి సమస్యలు చట్టపరంగా నేరాలని చెప్పారు. బాలల పరిరక్షణ అధికారి సాయి త్రిలోక్ మాట్లాడుతూ ముఖ్యంగా పోక్సో చట్టం (పోకసో యాక్ట్ ) గురించి వివరించి, బాలలపై లైంగిక దాడులు జరిగితే వెంటనే ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు.అలాగే, ఇంటర్నెట్ ఉపయోగిస్తున్నప్పుడు జాగ్రత్తలు పాటించాలని, సోషల్ మీడియా ద్వారా అపరిచితులతో మాట్లాడకూడదని విద్యార్థులకు తెలియజేశారు. సందేహాస్పద పరిస్థితులు ఎదురైతే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 కు కాల్ చేయాలని సూచించారు. గరిడేపల్లి మండల సూపర్వైసర్స్ రేవతి మరియు ధరణి ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో బాలల హక్కులపై అవగాహన పెరిగి, తమను తాము రక్షించుకునే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ ఓ శైలజ, మరియు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కేస్ వర్కర్ వంశీ ఉపాధ్యాయులు సుహాసిని, అనురాధ, కవిత ,సుశీల అంగన్వాడీ టీచర్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కట్లేరు పనులను సమీక్షించిన ఇరిగేషన్ శాఖ అధికారులు

**మీడియా టుడే మధిర:**



ఎర్రుపాలెం మండలం కట్లేరు ప్రాజెక్ట్ సెకండ్ ఫేస్ మరమ్మతులకు గాను రూ. 36 – 50 కోట్లతో ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతులమీదుగా శంకుస్థాపన చేయటం జరిగింది. మంగళవారం ఆయాపనులు జరుగుతున్న ప్రదేశానికి ఇరిగేషన్ శాఖ జిల్లా అధికారులు తో కలిసి మదిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలను పాటించి త్వరతి గతిన పూర్తి చేయాలని గుత్తేదార్ కు చైర్మన్ బండారు ఆదేశించారు. కార్యక్రమంలోఇరిగేషన్ శాఖ అధికారిని ఎస్ ఈ వాసంతి, ఈ ఈ మధు, డి ఈ ఈ సాంబశివరావు, ఏఈఈ, సంబంధిత ఇరిగేషన్ సిబ్బంది, మండల కిషన్ కాంగ్రెస్ అధ్యక్షులు తలపరెడ్డి నాగిరెడ్డి,స్థానికరైతులు పాల్గొన్నారు

# ఆలూరు గ్రామ పంచాయతీ సందర్శన



**రాయికల్–మీడియా టుడే–ఏప్రిల్ 28:**
రాయికల్ మండలం ఆలూరు గ్రామాన్ని ఎన్ఐఆర్డి కన్సల్టెంట్ సుధాకర్ రెడ్డి మంగళవారం సందర్శించారు. భారతదేశంలో గ్రామ సభల్లో ప్రజలు పాల్గొనడంపై విశ్లేషణ చేయుటలో భాగంగా గ్రామ సభల భాగస్వామ్య స్థాయి...గ్రామ పంచాయతీలో ఇతర కార్యకలాపాల అమలుకు సంబంధించి సర్వే నిర్వహించి, అభిప్రాయాలు సేకరించినట్లు...నివేదికను ఎన్ఐఆర్డి ద్వారా పురపాలక మంత్రిత్వ శాఖకు సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చిరంజీవి, ఎంపీఓ సుష్మ, సర్పంచ్ నల్లాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలిసి ప్రధానోపాధ్యాయులకు నివాళులు

## సేవాలాల్ సేన మండల అధ్యక్షులు గుగులోతు సందీప్ నాయక్



**మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 28:**
గరిడేపల్లి మండల పరిధిలో ఉన్న గారకుంట తండా ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న భానోతు నాగేశ్వరరావు అనారోగ్యంతో మరణించడం వలన ఈరోజు సేవాలాల్ సేన మండల అధ్యక్షులు గుగులోతు సందీప్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి వారి చిత్రపటానికి నివాళు లర్పించారు నాగేశ్వరరావు సార్ పాఠశాల అభివృద్ధి కొరకు అనేక అపర్ణ కృషి చేశారని పాఠశాల బలోపేతం కోసం బడిబాట విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేస్తూ పాఠశాల అభివృద్ధికి పాటుపడ్డారని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ ఎంపీటీసీ వెంకట్ రామ్ నాయక్ మాజీ విద్యా కమిటీ చైర్మన్ కోటయ్య బాలు నాయక్ సామాజిక సేవకర్త నరేందర్ నాయక్ నంద నాయక్ జబ్బర్ లాల్ గాయకుడు నరసింహా విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉజ్వల భవిష్యత్తును అందించే దిశగా యశోద ఞాణఖీ చేస్తున్న కృషి అభినందనీయం

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 28:**



యువతకు నైపుణ్యాభివృద్ధి (Skill Development) ద్వారా ఉజ్వల భవిష్యత్తును అందించడం అనేది దేశ, రాష్ట్ర ప్రగతికి అత్యంత కీలకం అని చదువుకున్న నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం ద్వారా వారిని స్వయం ఉపాధి లేదా కార్పొరేట్ ఉద్యోగ అవకాశాలకు సిద్ధం చేయడం, తద్వారా వారి జీవితాలను బాగుచేయడమే ముఖ్య ఉద్దేశం అని హై కోర్టు న్యాయవాది దేవరుప్పల శ్రీకాంత్ అన్నారు.ఈ రోజు యశోద స్కిల్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్, సికింద్రాబాద్ వారి ఆహ్వానం మేరకు గెస్ట్ లెక్చరర్ గా హై కోర్టు న్యాయవాది దేవరుప్పల శ్రీకాంత్ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ఉత్సాహం, ప్రతిభతో నిండిన విద్యార్థులతో సంభాషించడం ఎంతో సంతోషాన్ని, స్ఫూర్తిని ఇచ్చింది. యువతకు నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉజ్వల భవిష్యత్తును అందించే దిశగా యశోద ఞాణఖీ చేస్తున్న కృషి అభినందనీయం అని వారి ఆప్యాయమైన ఆతిథ్యానికి, జ్ఞానాన్ని పంచుకునే అవకాశం కల్పించినందుకు యశోద ఞాణఖీ యాజమాన్యానికి మరియు సిబ్బందికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని,భవిష్యత్తులో ఈ విద్యార్థులు వివిధ రంగాల్లో నిపుణులుగా రాణించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానీ అడ్వకేట్ శ్రీకాంత్ అన్నారు.

# తెర సాంస్కృతిక కళామండలి 33వ వార్షికోత్సవంలో దద్దరిల్లిన డప్పుల దరువు



**మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 28:**
కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో తెర 33వ వార్షికోత్సవ సందర్భంగా వేముల వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి సతీష్ మ్యూజిక్ అకాడమీ డప్పుల బృందం అదిరిపోయే డప్పుల దరువులతో మైమరపించే విన్యాసాలతో ప్రదర్శన ప్రముఖులను కళా అభిమానులను ఆకట్టుకున్నారు.స్వరదీపం స్వరాల సృష్టి కర్త రాగాల రారాజు సంగీత దర్శకులు భీమ్స్ సిసిరోలియో,మట్టి మనుషులు విచ్చు గొంతుక పాటల పుట్టిన ఈ కాలపు వేమన విలక్షణ రచయిత ప్రజానాట్యమండలి సీనియర్ కవి గాయకులు చింతల యాదగిరి, తెలుగు సినిమా హీరో జెమిని సురేష్,బహుజన ఉద్యమ కవి, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరిశంకర్, కళాశ్రీ భిక్షు నాయక్ పలువురు డప్పుల బృందానికి అభినందనలు తెలిపారు. ఈ ప్రదర్శనలో కల్పనా, నాగమణి, అపర్ణ, వీరబాబు, అనురాధ, గంగ, రాణి, శోభన్, సంధ్య, మార్త, అనిత, భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లోకి రామాయంపేట ముదిరాజ్‌ల భారీ చేరిక

## గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన మాజీ మంత్రి హరీశ్ రావు

**మెదక్ జిల్లా (మీడియా టుడే) ఏప్రిల్ 28**
కాంగ్రెస్ రాకతో కులవృత్తులు ఆగం.. మత్స్యకారులను మోసం చేసిన రేవంత్ సర్కార్.మెదక్ జిల్లా రామాయంపేట మండలంలో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వంద మందికి పైగా నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నుంచి మంగళవారం మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఆధ్వర్యంలో వారి నివాసం హైదరాబాదులో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు , శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మెదక్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కంఠంరెడ్డి తిరుపతిరెడ్డి, రామాయంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బాదె చంద్రం, మాజీ ఎంపీపీ పుట్టి యాదగిరి,నాయకులు సుప్రభాత రావు,కౌన్సిలర్ చౌదరి సుచరిత బిఆర్ఎస్ తదితరులు పాల్గొన్నారు.మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ..కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కులవృత్తులను, చేతివృత్తులను పూర్తిగా చిన్నచూపు చూస్తోంది.బీఆర్ఎస్ హయాంలో మత్స్యకారుల సంక్షేమం కోసం వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చు చేసి వలలు, మోపెడ్లు, త్రీ వీలర్స్ అందించాం. 4 వేల కొత్త సొసైటీలు ఏర్పాటు చేసి, 4 లక్షల మందికి కొత్త సభ్యత్వాలు ఇవ్వడంతో పాటు ఉచిత బీమా సౌకర్యం కల్పించాం.ఉచిత చేప పిల్లల పంపిణీ కోసం కేసీఆర్ ప్రభుత్వం ఏకంగా 850 కోట్ల రూపాయలు వెచ్చించింది. ఎండాకాలంలోనే టెండర్లు పూర్తి చేసి వర్షాలు పడే నాటికి చేప పిల్లలు సిద్ధంగా ఉంచేవాళ్లం.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం, బడ్జెట్ కేటాయించకపోవడం వల్ల టెండర్లు ఆలస్యమై గత రెండేళ్లుగా చేప పిల్లల పంపిణీ జరగలేదు. దీంతో మత్స్యకారుల ఉపాధి దెబ్బతింది.ముదిరాజ్ లను బీసీ ఏ లో చేరుస్తామని, బీసీలకు సబ్ ప్లాన్, 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసింది. కేసీఆర్ కోకాపేటలో కులవృత్తుల ఆత్మగౌరవ భవనాలకు స్థలాలు కేటాయిస్తే, ఈ రెండేళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వక పనులన్నీ నిలిచిపోయాయి.గొర్రెల పంపిణీ, చేనేతలకు రసాయనాల సబ్సిడీ లాంటి అద్భుతమైన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసింది.కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. కేసీఆర్ మళ్లీ ఎప్పుడు వస్తారా అని ప్రజలు ఎదురుచూస్తున్నారు. అందుకే



ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నా ప్రజలు స్వచ్ఛందంగా పార్టీలోకి వస్తున్నారు.శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ మాట్లాడుతూ ..కేసీఆర్ , హరీశ్ రావు సహకారంతో 3 ఎకరాల్లో 8 కోట్ల రూపాయలతో ముదిరాజ్ లకు ఏసీ భవనం నిర్మించుకున్నాం.మెదక్, జహీరాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి సహా రాష్ట్రవ్యాప్తంగా 20కి పైగా పట్టణాల్లో ముదిరాజ్ భవనాలకు స్థలాలు కేటాయించుకున్నాం. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక ఒక్క పైసా కూడా నిధులు ఇవ్వలేదు.కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీ సబ్ ప్లాన్ ను ఆరు నెలల్లో అమలు చేస్తామని చెప్పి.. రెండు సంవత్సరాల నాలుగు నెలలు దాటినా పట్టించుకోవడం లేదు.రెండేళ్ల బడ్జెట్ లో బీసీలకు 21 వేల కోట్లు కేటాయించినట్లు చూపి, కేవలం 4 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసి బీసీలను దారుణంగా వంచించారు.బీసీ కులాలకు కొత్త ఫెడరేషన్లు ఏర్పాటు చేసి, ఒక్కో దానికి 50 కోట్లు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఆ ఫెడరేషన్ల చైర్మన్ల జీతాలు కూడా వేరే కార్పొరేషన్ నుంచి తెచ్చి ఇస్తున్నారు.ఇప్పటికైనా కామారెడ్డి డిక్లరేషన్ ను వంద శాతం అమలు చేయాలి. ముదిరాజ్ లను బీసీడీ నుంచి బీసీ ఏ లోకి మార్చేందుకు వెంటనే కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాం.మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నదని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు నిలిపివేయడంతో పాటు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అందుకే ప్రజలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్ వైపు ఆకర్షితులవుతున్నారని అన్నారు.

# అసైన్‌మెంట్ భూములపై రాజకీయ నీడ

**అన్నారం లో ఇటుక బట్టీల వివాదం అధికారుల చర్యల వెనుక ఒత్తిళ్లు**

**తహసీల్దార్ నోటీసుతో కలకలం... 7 రోజుల్లో వివరణ లేకపోతే స్వాధీనం**



**సంగారెడ్డి జిల్లా , మీడియా టుడే ఏప్రిల్ 18**
గుమ్మడిదల మండలం అన్నారం గ్రామంలో అసైన్‌మెంట్ భూముల వినియోగంపై వివాదం రాజకీయ రంగు దాల్చుతోంది. వ్యవసాయానికి కేటాయించిన భూమిలో ఇటుక బట్టీలు నడుస్తున్నట్టు బయటపడటంతో రెవెన్యూ శాఖ జోక్యం చేసుకుని షోకాజ్ నోటీసు జారీ చేయగా, ఈ వ్యవహారం ఇప్పుడు రాజకీయంగా హాట్ టాపిక్‌గా మారింది.

**"అధికారుల చర్యల వెనుక రాజకీయ కోణం?"**
స్థానికంగా ఈ భూమి వినియోగంపై కొంతకాలంగా ఆరోపణలు వినిపిస్తున్నప్పటికీ, అకస్మాత్తుగా అధికారులు నోటీసు జారీ చేయడం వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయా అనే చర్చ మొదలైంది. గ్రామ స్థాయిలో నాయకుల మధ్య విభేదాలు, వర్గపోరాటాలు ఈ వ్యవహారాన్ని ముందుకు తెచ్చాయని స్థానిక వర్గాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి.

**అసైన్‌మెంట్ నిబంధనల ఉల్లంఘన స్పష్టం**
సర్వే నంబర్ 313లో 17.31 గుంటల భూమి వ్యవసాయం కోసం కేటాయించబడింది. అయితే, ఫీల్డ్ తనిఖీలలో అదే భూమిలో ఇటుక కర్మాగారం నడుస్తున్నట్టు అధికారులు గుర్తించారు. అసైన్‌మెంట్ నిబంధనలకు ఇది విరుద్ధమని రెవెన్యూ అధికారులు స్పష్టం చేశారు.ఈ వ్యవహారంపై ఇప్పటికే తెలంగాణ హైకోర్టు లో కేసు నమోదు కాగా, కోర్టు ఆదేశాల నేపథ్యంలోనే అధికారులు వేగంగా చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. అయితే, ఈ కేసు రాజకీయ ప్రాధాన్యత సంతరించుకోవడంతో పరిణామాలు మరింత వేగంగా మారుతున్నాయని సమాచారం.

**"7 రోజుల్లో చెప్పండి... లేకపోతే రద్దు"**
తహసీల్దార్ జారీ చేసిన నోటీసులో సంబంధిత వ్యక్తికి 7 రోజుల గడువు ఇచ్చారు. సమాధానం సంతృప్తికరంగా లేకపోతే అసైన్‌మెంట్ రద్దు చేసి భూమిని ఞాఞ చట్టం కింద ప్రభుత్వ స్వాధీనం చేసుకునే ప్రక్రియను ప్రారంభిస్తామని హెచ్చరించారు.

**అధికారులపై ఒత్తిళ్లు**
స్థానికంగా ప్రభావవంతమైన వ్యక్తుల ప్రమేయం ఉందనే చర్చలు కూడా వినిపిస్తున్నాయి. ఈ కారణంగా అధికారులపై రాజకీయ ఒత్తిళ్లు పెరుగుతున్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, రెవెన్యూ వర్గాలు మాత్రం చట్టపరమైన ప్రక్రియలోనే చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేస్తున్నాయి.

**ప్రతిపక్షం విమర్శలు**
ఈ ఘటనపై ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారు. "పేదలకు కేటాయించిన భూములు కొంతమంది ప్రభావవంతుల చేతుల్లోకి వెళ్లి వాణిజ్యంగా మారుతున్నాయి" అంటూ ఆరోపిస్తున్నారు. అదే సమయంలో, అధికార పార్టీ నేతలు మాత్రం "చట్టం ముందు అందరూ సమానమే" అంటూ తమ వైఖరిని సమర్థిస్తున్నారు.



**మండలంలో రాజకీయ వేడి**
ఈ ఘటనతో గుమ్మడిదల మండలంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. రాబోయే స్థానిక రాజకీయ సమీకరణాలపై కూడా ఈ వివాదం ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# విద్యార్థుల రక్షణలో ముందుండి కృషి

**- సీఐ డి. విశ్వేశ్వర్‌కు నగదు బహుమతి ప్రశంసాపత్రం**



**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 29,మీడియా టుడే.**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ గీసుగొండ మండలం పోలీస్ స్టేషన్ సీఐ,డి. విశ్వేశ్వర్ తన విధుల్లో చూపుతున్న క్రమశిక్షణ, ప్రజాసేవా దృక్పథానికి ప్రతిఫలంగా ప్రశంసలు అందుకున్నారు. ముఖ్యంగా విద్యార్థులు, చిన్నారులు పొగాకు ఉత్పత్తులు, గుట్కా, తంబాకు వంటి వ్యసనాలకు లోనుకాకుండా నిరోధించేందుకు ఆయన తీసుకున్న కఠిన చర్యలు ప్రశంసనీయంగా నిలిచాయి. ఈ నేపథ్యంలో నిర్వహించిన క్రైమ్ సమీక్ష సమావేశంలో పోలీస్ ఉన్నతాధికారులు సీఐ విశ్వేశ్వర్ సేవలను అభినందిస్తూ అప్రిషియేషన్ సర్టిఫికేట్‌తో పాటు నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సున్‌ప్రీత్ సింగ్, ఐపీఎస్ మాట్లాడుతూ, సీఐ విశ్వేశ్వర్ కృషి పోలీస్ శాఖలోని ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో యువతను చెడు అలవాట్ల నుండి దూరంగా ఉంచే దిశగా పోలీసులు మరింత చురుకుగా పనిచేయాలని ఆయన సూచించారు.సీఐ విశ్వేశ్వర్ తీసుకున్న చర్యలతో గీసుగొండ పరిధిలో అక్రమ పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై నియంత్రణ ఏర్పడటంతో పాటు, ప్రజల్లో అవగాహన పెరిగినట్లు అధికారులు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ అంకిత్


**రైతులకు ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా కొనుగోలు**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్28(మీడియా టుడే):**
టేకులపల్లి మండలం బొమ్మనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. కేంద్రంలో జరుగుతున్న కొనుగోలు ప్రక్రియను సమగ్రంగా పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా అని అధికారులను ప్రశ్నించారు.ధాన్యంలో తేమ శాతం నిర్ధారణకు ఉపయోగిస్తున్న మాయిశ్చర్ మీటర్ పనితీరును పరిశీలించిన కలెక్టర్, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలను ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా పరీక్షించి వెంటనే కొనుగోలు చేయాలని సూచించారు.రైస్ మిల్లులకు ట్యాగింగ్ విధానం, కొనుగోలు రిజిస్టర్ల నిర్వహణ, టోకెన్ పంపిణీపై సమీక్ష నిర్వహించారు. టోకెన్లు సమయానికి జారీ చేసి రైతులు వేచి ఉండకుండా చూడాలని, ప్రతి సేవ పారదర్శకంగా ఉండాలని తెలిపారు.కొనుగోలు కేంద్రంలో రికార్డుల నిర్వహణ ఖచ్చితంగా ఉండాలని, ప్రతి నమోదు స్పష్టంగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు కార్యక్రమం ద్వారా ప్రతి రైతు లాభపడేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలలో తహసీల్దార్ వీరభద్రం, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# లింగమంతుల స్వామి పరివార దేవతల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**నడిగూడెం, ఏప్రిల్ 28 ( మీడియా టుడే):**



నడిగూడెం మండలంలోని రామాపురంలో లింగమంతుల స్వామి పరివార దేవతల విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు కనుల పండువగా సాగుతున్నాయి. ఆకుమంచమ్మ, మాణిక్యమ్మ సమేత లింగమంతుల స్వామి, ముత్యాలమ్మ, పోతురాజు తదితర విగ్రహాల ప్రతిష్ఠలో భాగంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం ప్రధాన విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమం ఉంటుందని. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

# నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో భరోసా సెంటర్ ఆధ్వర్యంలో ప్రజా పాలన

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లో భరోసా సెంటర్ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సన్ ఫైన్ కంప్యూటర్ కోచింగ్ సెంటర్,భవాని కంప్యూటర్స్, ×జణా నాగర్ కర్నూల్ సెక్టర్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భరోసా సెంటర్ కో ఆర్డినేటర్ శ్రీలత జెండర్ బేస్డ్ వివక్షపై గురించి వివరించారు . లింగ సమానత్వం, మహిళల హక్కులు మరియు జూశీఎంశీ అక్ట్ మరియు బ్యాడ్ టచ్ గురించి భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో నాగర్కర్నూల్ =ణూ గారు , వీ=ా గారు, మునిసిపల్ కమీషనర్ గారు , అంగన్వాడీ సూపర్ వైజర్స్, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.





# జర్నలిస్టు ప్లాట్ కోసం గెజిట్‌లో గోల్మాల్

**సాక్షి రిపోర్టర్‌పై చీటింగ్ కేసు - సాక్షి విలేకరి బండారం బట్టబయలు**

**- జర్నలిస్టు ప్లాట్ కోసం గెజిట్ జాబితాలో గోల్మాల్ చేశాడని ఆరోపణలు**

**- కోర్టు ఆదేశాలతో 420 కేసు నమోదు.**

మహబూబాబాద్, ఏప్రిల్ 28 మీడియా టుడే:
సాక్షి దినపత్రిక విలేకరి ఈరగాని బిక్షంపై ఐపీసీ 420 కింద చీటింగ్ కేసు నమోదు కావడం జిల్లాలో సంచలనంగా మారింది. జర్నలిస్టులకు ప్రభుత్వం కేటాయించిన నివేశన స్థలం కోసం అధికార గెజిట్ జాబితాలో అక్రమంగా మార్పులు చేసి తన పేరు ఎక్కించుకున్నాడని బాధిత జర్నలిస్టు వేముల అయోధ్య రామయ్య ఆరోపించారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. 2023లో జిల్లా కేంద్రాల్లో బీపీఎల్ కింద 58 మంది జర్నలిస్టులకు నివేశన స్థలాలు మంజూరు చేయగా, అందులో 40వ సీరియల్ నంబరులో తన పేరుతో ప్లాట్ శాంక్షన్ అయిందన్నారు. అయితే సాక్షి స్టాఫ్ రిపోర్టర్ ఈరగాని బిక్షం అధికార గెజిట్ లిస్టులో స్కెచ్ పెన్‌తో తన పేరును కొట్టేసి, తన పేరు నమోదు చేసుకున్నాడని ఆరోపించారు. ఆర్టీఐ ద్వారా గెజిట్ జాబితా ప్రతులు సేకరించి కోర్టులో ప్రైవేట్ కంప్లైంట్ దాఖలు చేయగా, కోర్టు ఆదేశాల మేరకు ఈరగాని బిక్షంపై 420 కేసు నమోదు అయినట్లు అయోధ్య రామయ్య తెలిపారు. గతంలోనూ ఇతర జిల్లాల్లో జర్నలిస్టు పేరుతో నివేశన స్థలాలు పొందిన అనంతరం, మానుకోటలో కూడా అక్రమంగా స్థలం తీసుకున్నాడనే ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. తాజాగా నమోదైన ఈ ఎఫ్ఐఆర్ జర్నలిస్టు వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది.


FIRST INFORMATION REPORT
(Under section 173 and 176 BNSS)
T.S.P.M. Orders 470,500
1. District Mahabubabad P.S. Mahabubabad Town Year 2026 FIR No. 140/2026 Date 13-04-2026
2. Acts & Section(s): 177,405,406,416,420 IPC,175(3) BNSS
3. a) Occurrence of Offence: Day Friday Date & Time From
Date & Time To Prior To 01-12-2023 00:00:00 Time Period
b) Information Received at P.S.: Date & Time 13-04-2026 11:00:00
General Diary Reference: Entry No 7 Date & Time 13-04-2026 11:00:00
4. Type of Information: Referred by court
5. Place of Occurrence:
a) Distance and Direction From P.S.: 2 kms , East Beat No. 02
b) Address Place IDOC Building Area/Mandal Mahabubabad Street/Village Collector Offfice
City/District MAHABUBABAD State Telangana PIN
c) In case, outside the limit of this Police Station, then
Name of P.S. District
6. Complainant / Informant:
a) Name Ayodyaramaiah Vemula
b) Father's /Husband's Name Venkaiah
c) Date/Year of Birth Age 58 Years
d) Nationality India e) Caste
f) Passport No Date of Issue Place of Issue
g) Occupation Mobile No. 9000689544
h) Address House No Area/Mandal MAHABUBABAD Street/Village MAHABUBABAD
City/District MAHABUBABAD State TELANGANA PIN 506101
7. Details of known/suspected/unknown accused with full particulars:
Serial No : 1
a) Name Eragani Bixam
b) Father's /Husband's Name Ramachandraiah
c) Occupation d) Caste e) Gender Male
f) Age Nationality India

# ఇందిరా మహిళ డెయిరీ విజయవంతం చేసేందుకు సమగ్ర ప్రణాళిక అమలు చేయాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

**ఇందిరా మహిళా డెయిరీపై అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి సమీక్షించిన జిల్లా కలెక్టర్.**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి**

ఇందిరా మహిళా డెయిరీని విజయవంతం చేసేందుకు విజయ డెయిరీ నమూనాను అనుసరిస్తూ సమగ్ర ప్రణాళిక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మంగళవారం కలెక్టరేట్‌లో ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమంపై అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) డాక్టర్ పి. శ్రీజతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ**

ఇందిరా మహిళా డెయిరీ అమలులో వ్యవస్థీకృత విధానాన్ని అనుసరించాలని సూచించారు. విజయ డెయిరీ ప్రతినిధులను కూడా ఆ బోర్డులో భాగస్వామ్యం చేయాలని తెలిపారు. దీనివల్ల మహిళా సంఘాలకు ప్రయోజనం చేకూరడమే కాకుండా, కార్యక్రమం సమర్థవంతంగా నడుస్తుందని అన్నారు.ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో రోజుకు సుమారు 6 వేల లీటర్ల పాలను విజయ డెయిరీ సేకరిస్తుండగా, ఇందిరా మహిళా డెయిరీ ద్వారా దశల వారీగా 40 వేల లబ్ధిదారులకు పశువులు పంపిణీ చేసి, రోజుకు 80 వేల లీటర్ల పాలు సేకరించే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు.విజయ డెయిరీ నమూనాను ప్రతిరూపంగా తీసుకుని, అవసరమైన విధంగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని, రిటైర్డ్ ఉద్యోగుల మార్గదర్శకత్వాన్ని వినియోగించు కోవాలని సూచించారు. శాఖల వారీగా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, ప్రతి నిర్ణయాన్ని లిఖిత పూర్వకంగా అమలు చేయాలని ఆదేశించారు. ఎంఎన్ఆర్ఈజీఏ నిధులను లబ్ధిదారుల పశువుల షెడ్ల నిర్మాణానికి వినియోగించే విధంగా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. పశువుల కొనుగోలు లబ్ధిదారుల ఆమోదంతోనే జరగాలని, కొనుగోలు మార్గదర్శకాలపై ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.బీఎంయూ స్థాయిలో విజయ డెయిరీ సిబ్బంది నమూనాను అనుసరించి, అదే విధానాన్ని ఇందిరా మహిళా డెయిరీలో అమలు చేయాలని, మహిళలు వివిధ బాధ్యతలు చేపట్టేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. లబ్ధిదారులకు సబ్సిడీ మొత్తాన్ని సకాలంలో జమ చేయడానికి లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్ డి ఎమ్ )తో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని, లబ్ధిదారుల కోసం నాన్-ఆపరేటివ్ బ్యాంక్ ఖాతాలను ప్రారంభించే చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.రాష్ట్రానికి రోజు ఇతర రాష్ట్రాల నుంచి అనేక లీటర్ల పాలు దిగుబడి అవుతున్నాయని, వీటిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరా మహిళా డెయిరీ పశువుల పంపిణీ ద్వారా ప్రతిరోజూ ఉత్పత్తి అయ్యే పాలను సమర్థవంతంగా సేకరించేలా అవసరమైన ఒప్పందాలు కుదుర్చుకుని, దశలవారీగా పాల ఉత్పత్తిని పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

**అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ,**

ఇందిరా మహిళా డెయిరీ ప్రాజెక్టు అమలు విధానంపై వివరాలను జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ప్రాజెక్టు విజయవంతం కోసం అవసరమైన ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఓ., ట్రైబల్ వెల్ఫేర్, బిసి, ఎస్సీ, మైనారిటీ సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, ఏపిఎం., సంబంధిత మండల ఎంపీడీఓలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా,బాలల,చట్టాలపై విద్యార్థులకు అవగాహన

**సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలి!**

**భరోసా కోఆర్డినేటర్ సౌమ్య**

**మెదక్ జిల్లా (మీడియా టుడే) ఏప్రిల్ 28**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా భరోసా సెంటర్ ఆధ్వర్యంలో ఐ డ్రీమ్ కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు ఉత్సాహంగా హాజరై, చట్టాలపై, తమ హక్కులపై, వ్యక్తిగత భద్రతపై అవగాహన పొందారు. ఈ సందర్భంగా భరోసా కోఆర్డినేటర్ సౌమ్య మాట్లాడుతూ, విద్యార్థులు తమ హక్కులు, చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని అన్నారు. ముఖ్యంగా పోక్సో చట్టం, బాల్య వివాహ నిషేధ చట్టం వంటి అంశాలపై ప్రతి విద్యార్థి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఎలాంటి వేధింపులు, అనుచిత సంఘటనలు ఎదురైనా భయపడకుండా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులను సంప్రదించాలని కోరారు. చిన్నారులపై లైంగిక వేధింపులు, దాడులు వంటి నేరాల నుంచి రక్షణ కల్పించేందుకు పోక్సో చట్టం అమల్లో ఉందని వివరించారు. బాల్య వివాహం చట్టరీత్యా నేరమని, అలాంటి ఘటనలు తెలిసినా సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.లింగ వివక్షత పై మాట్లాడుతూ, అమ్మాయిలు, అబ్బాయిలకు సమాన హక్కులు ఉన్నాయని, విద్య, ఉద్యోగం, అవకాశాలు, గౌరవం విషయంలో ఎటువంటి తేడా ఉండకూడదని పేర్కొన్నారు. ప్రతి బాలుడికి విద్య, ఆరోగ్యం, రక్షణ, ప్రేమ, గౌరవంతో జీవించే హక్కు ఉందని తెలిపారు.అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలని, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ పంచుకోవద్దని, ప్రమాద పరిస్థితుల్లో వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులను సంప్రదించాలని సూచించారు. సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భరోసా టీమ్ సభ్యులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు. విద్యార్థులు చురుకుగా పాల్గొని పలు సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.




# కాంగ్రెస్‌కు సేవాదళ్ వెన్నెముక

**కార్యకర్తలే పార్టీ బలం: మహేష్ కుమార్ గౌడ్**

**సంగారెడ్డి జిల్లా (మీడియా టుడే ),**

మంగళవారం: కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగమైన సేవాదళ్ ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ మైదానంలో "సమర్థ శిక్షణ శిబిరం" ఘనంగా నిర్వహించారు. పార్టీ క్రమశిక్షణను బలోపేతం చేస్తూ, ప్రజా సేవే లక్ష్యంగా కార్యకర్తలను సమాయత్తం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశంగా నిర్వాహకులు తెలిపారు. శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలిసేవాదళ్ పాత్ర కీలకంఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సేవాదళ్ కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. పార్టీ విధివిధానాలు, క్రమశిక్షణ, సేవా దృక్పథంపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం ద్వారా కార్యకర్తలను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. రాబోయే రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు ఈ శిబిరం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.



**సేవాదళ్ లేకుండా కాంగ్రెస్ లేదు**

**నిర్మలా జగ్గారెడ్డి వ్యాఖ్యలు**

టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి సేవాదళ్ వెన్నెముక వంటిదని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సేవాదళ్ కార్యకర్తలు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడం, పార్టీ సంస్థాగత బలోపేతం కోసం తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణలో వక్తలు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులతో పాటు పలువురు సీనియర్ నాయకులు, రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# పురాతన కాకతీయుల శిల్పం

**మెదక్ జిల్లా (మీడియా టుడే) ఏప్రిల్ 28**



మట్టిపాలు అవుతున్న పురాతన శిల్పాలతో మెదక్ ఖిల్లా మీద మ్యూజియం ఏర్పాటు చేయాలిమెదక్ పట్టణంలోని గోసంద్రం చెరువు ఒడ్డున కాకతీయుల కాలంనాటి అద్భుతమైన శైవ ద్వారపాలకుడి శిల్పాన్ని గుర్తించామని బుర్ర సంతోష్ తెలిపారు.మూడు కళ్ళతో చతుర్భుజుడై రెండు చేతుల్లో ఢమరుకం త్రిశూలం ఉండి,వొంటి నిండా అద్భుతమైన ఆభరణాలతో నల్ల రాతి మీద చెక్కిన శిల్పం అని బుర్ర సంతోష్ తెలిపారు.పిట్లం బేస్ చెరువు ఒడ్డున ఇలాంటి మరొక నల్లరాతి శిల్పం మట్టిలో కూరుకుపోయి ఉందని మెతుకుసీమ నిండా ఇలాంటి అద్భుతమైన చరిత్ర దాగుందని వాటిని కాపాడుకోవాలని,ఇట్లా మట్టిపాలు అవుతున్న పురాతన శిల్ప సంపదను ఒక్క చోట చేర్చి ఖిల్లా మీద లేదా కలెక్టరేట్ లో మ్యూజియం ఏర్పాటు. చేసుకుని తర్వాతి తరాలకు మెదక్ జిల్లా గొప్పతనం తెలిపాలని బుర్ర సంతోష్ కోరుకున్నారు.

# అమృత్ 2.0 పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 28:**
రాయికల్ పురపాలక కౌన్సిల్ సాధారణ సమావేశం మంగళవారం పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఇందులో పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి సమస్యల, అమృత్ 2.0 గురించి కౌన్సిల్ సభ్యులు చర్చించారు. 25 అంశాలకు గాను 25అంశాలు ఏకగ్రీవంగా తీర్మానించారు. టేబుల్ ఎజెండాగా 3అంశాలను చైర్మన్ ప్రతిపాదించగా 2అంశాలు ఏకగ్రీవంగా ఆమోదించారు. కమీషనర్ కీర్తి నాగరాజు, వైస్ చైర్పర్సన్ తురగ సౌజన్య, కౌన్సిలర్లు తోపారపు ప్రశాంతి, భుక్యా రాకేష్ నాయక్, కూనారపు మానస, వేముల మౌనిక, ఎలిగేటి లతిక, పల్లికొండ గంగాధర్, బత్తిని మహేశ్వరి, మచ్చ గంగలక్ష్మి, పుర్రె శ్రీధర్, కల్లెడ చిన్న ధర్మపురి, ఏఈ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ అసిస్టెంట్ ,స్టేనో- టైపిస్ట్ పోస్టులకు దరఖాస్తులకు ఆహ్వానం

**మెదక్ జిల్లా (మీడియా టుడే) ఏప్రిల్ 28**
జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ శ్రీమతి జి.నీలిమమెదక్ జిల్లాలోని లీగల్ సర్వీస్ అథారిటీ లో 1,జూనియర్ అసిస్టెంట్ ,1.స్టేనో-టైపిస్ట్ పోస్టులకు 1-5-2025 తేదీ నుంచి 15-5-2026 తేదీలోపు అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ శ్రీమతి జి.నీలిమ గారు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూనియర్ అసిస్టెంట్ కు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ ఉండాలని, స్టేనో-టైపిస్టుకు డిగ్రీ తో పాటు ఇంగ్లీష్ షార్ట్ హ్యాండ్, టైప్ రైటింగ్ హయ్యర్ గ్రేడ్ ఉండాలని మిగతా వివరాలకోసం జిల్లా కోర్టు వెబ్సైట్ (వ- ఎశీబటీం) లేదా కోర్టు నోటీస్ బోర్డును సంప్రదించాలన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు

**కుల్కచర్ల, ఏప్రిల్ 28(మీడియా టుడే)**



అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని ఎస్ ఐ రమేష్ కుమార్ హెచ్చరించారు.మంగళవారంనాడు అనంతసాగర్ గ్రామంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న టి ఎస్ 07 ఖీజీ 8353 నెంబర్ గల ట్రాక్టర్ ను పోలీసులు పట్టుకుని మహమ్మదాబాద్ పోలీసు స్టేషన్ లో ట్రాక్టర్ యజమాని గాదిర్యల్ గ్రామానికి చెందిన జిలకరపంపు మదు పైన కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ ఐ అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు.

# కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక

**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 28:**



రాయికల్ మున్సిపాలిటీలో మంగళవారం కౌన్సిల్ ప్రత్యేక సమావేశం నిర్వహించి కో ఆప్షన్ సభ్యులను ఎన్నుకున్నారు. మున్సిపల్ పరిపాలనలో ప్రత్యేక పరిజ్ఞానం కలిగిన ఇద్దరు సభ్యులలో వల్లకొండ మహేష్, మహిళా సభ్యురాలుగా సుదవేని లతను ఎన్నుకోన్నారు. అల్పసంఖ్యాక వర్గానికి చెందిన ఇద్దరు సభ్యులలో ఇర్ఫాన్ అలీ, మహిళా సభ్యురాలుగా ఇంత్యాజ్ పర్వీన్ లను ఎన్నుకున్నారు. ఎన్నిక కాబడిన కో-ఆప్షన్ సభ్యులకు కమీషనర్ కీర్తి నాగరాజు ధృవపత్రాలను అందించారు. అనంతరం చైర్మన్ కట్కం రవీందర్, వైస్ చైర్పర్సన్ తురగ సౌజన్యలు కో-ఆప్షన్ సభ్యులను సన్మానించినారు. ఈ సమావేశములో కౌన్సిలర్లు తోపారపు ప్రశాంతి, భుక్యా రాకేష్ నాయక్, కూనారపు మానస, వేముల మౌనిక, ఎలిగేటి లతిక, పల్లికొండ గంగాధర్, బత్తిని మహేశ్వరి, మచ్చ గంగలక్ష్మి, పుర్రె శ్రీధర్, కల్లెడ చిన్న ధర్మపురి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నీట్--2026 పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

**- కలెక్టర్ అంకిత్ - కట్టుదిట్టమైన భద్రత, సమగ్ర ఏర్పాట్లు - అధికారులకు స్పష్టమైన ఆదేశాలు**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్28(మీడియా టుడే):**
జిల్లాలో నిర్వహించనున్న నీట్ (యూజీ)--2026 ప్రవేశ పరీక్షను ఎలాంటి లోపాలకు తావులేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్తో కలిసి పరీక్ష ఏర్పాట్లను సమీక్షించారు.మే 3న మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో 1078 మంది అభ్యర్థులు హాజరుకానుండగా, సింగరేణి ఉమెన్స్ కళాశాల, శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాల, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో మూడు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.అభ్యర్థులను ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మాత్రమే కేంద్రాల్లోకి అనుమతిస్తారని తెలిపారు. బయోమెట్రిక్ నమోదు, భద్రతా తనిఖీల దృష్ట్యా ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. అడ్మిట్ కార్డు, ఫోటో, గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు.పరీక్షా కేంద్రాల్లో మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, నగలు వంటి వస్తువులు అనుమతించబోమని స్పష్టం చేశారు. కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 163(బి) అమలు చేసి జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని ఆదేశించారు.ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ కట్టుదిట్టం చేయాలని, ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాల భద్రత కోసం పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. అభ్యర్థుల కోసం ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలు కల్పించాలని తెలిపారు.విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశిస్తూ, ఈ పరీక్ష విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కలెక్టర్ అంకిత్ కోరారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ, పాల్వంచ సీఐ సతీష్, జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, కలెక్టరేట్ సూపరింటెంట్ వెంకటేశ్వర్లు, నీట్ పరీక్ష ఇంచార్జ్ ప్రసాద్, పరీక్షా కేంద్రాల సూపరింటెంట్లు, తాసిల్దారులు, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, విద్యుత్ శాఖ అధికారులు,సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మే డే వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**- సాబీర్ పాషా జిల్లా కార్యదర్శి.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్28(మీడియా టుడే):**
ఎనిమిది గంటల పనిదినం కోసం చికాగో వీధుల్లో కార్మికులు చిందించిన రక్తతర్పణం ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది శ్రామికులకు స్ఫూర్తిదాయకం. ఈ మే డేను జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించాలని పార్టీ జిల్లా సమితి నిర్ణయించిందని సాబీర్ పాషా జిల్లా కార్యదర్శి అన్నారు. ఈ మేరకు జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల పట్టణ కార్యదర్శులు జిల్లా సమితి సభ్యులు ఈ క్రింది కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆదేశించారు. నిర్వహించాల్సిన కార్యక్రమాలు జెండావిష్కరణలు అన్ని మండల, పట్టణ కేంద్రాలు, కార్మిక క్షేత్రాలు, కార్మికవాడలు,బస్తీలు గ్రామాల్లో ఎర్రజెండాను ఎగురవేయాలి.మే డే ర్యాలీలు: కార్మిక వర్గ ఐక్యతను చాటేలా భారీ ఎత్తున ప్రదర్శనలు (ర్యాలీలు)నిర్వహించాలి. సదస్సులు: ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, కార్మిక చట్టాల సవరణలు, అసంఘటితరంగ కార్మికుల సమస్యలపై మేధావులతో సదస్సులు ఏర్పాటు చేయాలివ్యాప్తి ప్రతి గడపకూ మే డే సందేశాన్ని తీసుకెళ్లాలి. ముఖ్యంగా పరిశ్రమలు ఫ్యాక్టరీలు వ్యవసాయ క్షేత్రాల్లో కార్మికులను భాగస్వామ్యం చేయాలి.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలనుఎండగడుతూ ఎర్రజెండా నీడన శ్రామిక లోకాన్ని ఏకం చేయడం మనందరి కర్తవ్యం.కావున, పార్టీ శ్రేణులందరూ చురుగ్గా పాల్గొని,ఈ మే డే ఉత్సవాలనువిజయవంతం చేయాలని కోరుతు విప్లవ వందనాలతో,ఎస్.కె. సాబీర్ పాషా జిల్లా కార్యదర్శి, సిపిఐ జిల్లా సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వారు తెలియజేసినారు.

# ఐకేపీ ఏపీఎంకు షోకాజ్ నోటీసు

**ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహణలో నిర్లక్ష్యంపై కలెక్టర్ ఆగ్రహం**

**నోటీసు జారీ చేయాలని - కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశం**



**నిజామాబాదు, ఏప్రిల్ 28 (మీడియా టుడే ప్రతినిధి):**
ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహణలో నిర్లక్ష్యంపై కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల పట్ల అలసత్వం వహించడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ, భీంగల్ మండల ఐకేపీ ఏపీఎంకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. భీంగల్ మండలం పల్లికొండ, భీంగల్ గ్రామాలలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పల్లికొండ కొనుగోలు కేంద్రం నిర్వహణలో లోటుపాట్లు నెలకొని ఉండడాన్ని కలెక్టర్ గమనించారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన వివరాలను సక్రమంగా నమోదు చేయకపోవడం, రిజిస్టర్ అందుబాటులో లేకపోవడం వంటి లోపాలను గుర్తించిన కలెక్టర్ కేంద్రం నిర్వాహకులపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్వహణ తీరు ఇలాగే ఉంటే కమీషన్ నిలిపివేస్తామని, వచ్చే సీజన్ నుండి సెంటర్ ను కేటాయించబోమని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించడం లేదని ఏపీఎం కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. రైతుల ప్రయోజనాలతో ముడిపడిన అంశాలలో విధుల పట్ల నిర్లక్ష్యాన్ని ఎంతమాత్రం ఉపేక్షించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సకాలంలో ధాన్యం సేకరణ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తెచ్చిన రైతులను పలుకరించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మాయిశ్చర్ యంత్రం ద్వారా తేమ శాతాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ధాన్యం బస్తాలను తూకం వేస్తున్న వేయింగ్ మిషన్ పనితీరును నిశిత పరిశీలన జరిపారు. తరుగు, కోత వంటివి లేకుండా, రైతులు ఏ దశలోనూ నష్టపోకుండా పక్కాగా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. 17శాతానికి లోబడి తేమ శాతం ఉన్న ధాన్యాన్ని వెంటనే తూకం జరిపించి, మిల్లులకు తరలించాలని సూచించారు. వెదర్ యాప్ ఆధారంగా వాతావరణ పరిస్థితుల గురించి ముందస్తుగానే రైతులకు వివరాలు తెలియజేస్తూ వారిని అప్రమత్తం చేయాలన్నారు. ట్రక్ షీట్లను వెంటదివెంట తెప్పించుకుంటూ, ట్యాబ్ ఎంట్రీలను వేగంగా జరిపించాలని, తద్వారా సకాలంలో రైతుల ఖాతాలలో బిల్లులు జమ అవుతాయని అన్నారు. తహసిల్దార్లు, వ్యవసాయ అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ, నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్, డీసీఓ శ్రీనివాస్, స్థానిక అధికారులు ఉన్నారు.

# ఎల్లమ్మ తల్లికి బోనాలు

**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 28:**
రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఎల్లమ్మ తల్లికి బోనాల కార్యక్రమం గౌడశెట్టి ముత్యంపేట నర్సయ్య బృందంచే ఘనంగా నిర్వహించారు. మహిళలంతా బోనం వండుకొని నెత్తిపై పెట్టుకుని పురవీధుల గుండా డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగుతూ ఎల్లమ్మ తల్లి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మాజీ జడ్పి చైర్పర్సన్ దావ వసంత, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి, గౌడ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్ లు ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, గౌడ సంఘ సభ్యులు, కౌడిన్య యూత్ సభ్యులు, మహిళలు నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 28:**
రాయికల్ మండలం అల్లీపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని సింగరావుపేట, శ్రీరాంనగర్ లో మంగళవారం వరి ధాన్యము కొనుగోలు కేంద్రాలను సర్పంచులు బర్కం జయశ్రీ, తాళ్లపెల్లి రాధిక ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచులు కొమ్ముల గంగారెడ్డి, కొంపల్లి ప్రియాంక, కార్యదర్శి ఉపేందర్ రావు, సంఘ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వోకి వినతి పత్రం ముస్లిం మైనార్టీ స్మశాన వాటికన్ కాపాడాలి

## సర్పంచ్ మండవ వెంకటాద్రి



**మునగాల ఏప్రిల్ 28 (మీడియా టుడే)-:**
మునగాల మండల తాసిల్దార్ కి కలకోవ గ్రామంలో మైనార్టీ స్మశాన వాటిక స్థలం ఆక్రమణకు గురైనందున అట్టి స్థలాన్ని సర్వే చేసి హద్దు రాళ్లు బాధించి స్మశాన వాటికను ముస్లిం సోదరులకు అందచేయాలని, సర్పంచ్ వెంకటాద్రి ఎమ్మార్వో ని మంగళవారం కోరారు, వినతిపత్రం అందజేసినారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మండవ వెంకటాద్రి, మాజీ సర్పంచ్ చిర్ర శ్రీనివాస్. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. మండవ చంద్రయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. పనస శంకర్, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి సురభి వెంకటనారాయణ, అనంతు కోటిలింగం, సురభి శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు

# స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలి

## -జిల్లా డి.ఎస్.పి వెంకటేశ్వర్లు



**మహబూబ్‌నగర్. ఏప్రిల్28(మీడియా టుడే):-**
మహబూబ్‌నగర్ జిల్లా మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్‌ను మంగళవారం డి.ఎస్.పి వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని అన్ని విభాగాల పనితీరును పరిశీలించారు. స్టేషన్‌లోని భద్రతా చర్యలు సక్రమంగా పాటించాలన్నారు .స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. స్టేషన్ పరిసరాలను శుభ్రత పాటించకపోతే సమాజంలోని ప్రజలకు శుభ్రత పైన అవగాహన ఎలా కల్పిస్తారు అని సిబ్బందిని ప్రశ్నించారు. రికార్డులను సమయానికి అప్డేట్ చేస్తూ, ప్రతి కేసుకు సంబంధించిన వివరాలు సరిగ్గా నమోదు చేయాలని ఆదేశించారు.అలాగే పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి వ్యక్తితో మర్యాదగా, సహనంతో మాట్లాడాలని తెలిపారు. ప్రజలు తమ సమస్యలతో వస్తారని గుర్తుంచుకుని, వారికి సరైన సహాయం అందించాలన్నారు.పోలీసులు బాధ్యతగా పని చేసి, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా సేవ చేయాలని డి.ఎస్.పి ఎస్ఐ మరియు సిబ్బందికి సూచించారు.

# జిల్లాలో సరిపడ పెట్రోల్, డీజిల్ నిల్వలు ఆర్డీవో రమాదేవి



**మెదక్ జిల్లా (మీడియా టుడే) ఏప్రిల్ 28**
జిల్లాలో సరిపడ పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయని ఆర్డీవో రమాదేవి తెలిపారు. మంగళవారం మెదక్ పట్టణంలోని శ్రీనివాస పెట్రోల్ పంపును తహసిల్దార్ లక్ష్మణ్ బాబు తో పరిశీలించడం జరిగినది. అదే సమయంలో 12000 లీ. ఆయిల్ ట్యాంకర్ (8000-పెట్రోల్,4000-డీజిల్) రావడం జరిగినది.ప్రస్తుత పెట్రోల్ నిల్వలు 29,232 లీ ఉన్నాయన్నారుప్రస్తుత డీజిల్ నిల్వ : 26,667 లీ. నిల్వ ఉన్నాయని,ప్రస్తుతం సరిపడా పెట్రోల్ మరియు డీజిల్ లభ్యత కలదు. కావున ఇట్టి విషయాన్ని వినియోగదారులు గమనించి కలత చెందే అవసరం లేదని కోరడం జరిగినది.అనంతరం మెదక్ మండలం రాజ్ పల్లి లోనిగ్రామాజా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించడం జరిగినది. గన్ని సంచుల వివరాలు, తాగునీటి సౌకర్యం గురించి సిబ్బందిని అడిగి తెలుసుకోవడం జరిగినది. కాగా ఇప్పటి వరకు 1200 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశామని సిబ్బంది తెలిపారు. ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని ఈ సందర్భంగా సిబ్బందికి సూచించారు.

# పెట్రోలు బంక్‌లో నో స్టాక్ బోర్డులు పెట్టొద్దు

## కేంద్ర ప్రభుత్వ కుట్రలను ఎండగట్టండి.కొండేటి శ్రీను సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు



**నిడమనూరు నల్లగొండ జిల్లా 28 ఏప్రిల్ (మీడియా టుడే):**
తెలంగాణలో నెలకొన్న పెట్రోల్, డీజిల్ కొరతతో పెట్రోల్ బంక్ ల ముందు నో స్టాక్ బోర్డులు కనబడుతున్నాయి,దీంతో ప్రజలు రైతులు,వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంగళవారం నిడమనూరు మండల కేంద్రంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను విలేకరులతో మాట్లాడుతూ కేవలం లాభా పేక్షతోనే ఈ ఆయిల్ కంపెనీలు కృత్రిమ కొరతను సృష్టిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం చమురు సంస్థలు కలిపి సామాన్యుడిని దోచుకునేందుకు పన్నిన కుట్రలో భాగమే తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి. సమురు సంస్థల ద్వారా అన్ని బంక్ లకు ఆయిల్ సరఫరా పునరుద్ధరించాలని కోరారు, ఒకవైపు దేశంలో ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయని చెబుతూనే. మరోవైపు కృత్రిమ కొరతను సృష్టించడం కేంద్ర బిజెపి ప్రభుత్వ దుర్చర్యకు నిదర్శనం, ఇరాన్- ఇజ్రాయిల్ యుద్ధం నేపథ్యంలో ఆయిల్ సంక్షోభాన్ని నివారించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో ఓట్ల కోసం కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచకుండా నిలిపివేసి, ఎన్నికలు ముగిసిన వెంటనే సామాన్యుడిపై ధరల భారం మోపే ఎందుకు రంగం సిద్ధం చేసింది, రష్యా నుంచి అతి తక్కువ ధరకు ముడి చమురు దిగుమతి చేసుకున్నా. ఆ లాభాన్ని ప్రజలకు పంచకుండా కేవలం కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతుందని, పెట్రోల్ బంక్ డీలర్లు ముందస్తుగా వందల కోట్ల రూపాయల డిపాజిట్లు చెల్లించినప్పటికీ చమురు సంస్థలు ఆయిల్ ట్యాంకర్లను పంపడం లేదు, డీజిల్ దొరకక రైతులు,పలు ఇబ్బందులు పడుతున్న, ఇంధనం దొరకక లారీలు వాహనాలు నిలిచిపోయే ప్రమాదం ఉందని, దీంతో నిత్యవసరాల ధరలు పెరిగి పేద మధ్యతరగతి ప్రజలపై భారం పడుతుందని, పెట్రోల్ బంకు యజమానులు ప్రైవేటు వ్యక్తులకు బ్లాక్ లో అమ్ముకోవడానికి లీటర్ల కొద్ది పెట్రోల్, డీజిల్ అమ్ముతున్నారని, బ్లాకులో వాహన దారులకు లీటర్ కు 50 నుండి 100 రూపాయల అదనంగా అమ్ముతున్నారని, జిల్లా ఉన్నంత అధికారులు పట్టించుకోవడంలేదని ఆయిల్ కంపెనీలు కేంద్ర ప్రభుత్వం కలిసి ప్రజలపై అధిక భారాలు మోపాలనే కుట్ర జరుగుతుందని ఆయన విమర్శించారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కందుకూరు కోటేష్, మండల కమిటీ సభ్యులు కోమాండ్ల గురువయ్య,మల్లీ కంటి చంద్రశేఖర్, వెంపటి మహేష్, బొడ్డు లింగయ్య, కోమండ్ల ఆంజనేయులు, వింజమూరి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# నేటి నిరుద్యోగ అభ్యర్థులను రేపటి అధికారులుగా చూడాలన్నదే నా సంకల్పం

## - ఐక్యతఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 28**
కల్వకుర్తి పట్టణ కేంద్రంలోనిరుద్యోగ యువతలో కొత్త ఆశలు నింపుతూ,ప్రతిభకు దిశా నిర్దేశం చేస్తూ..సుంకిరెడ్డి - నాల్గవ ఉచిత ఎస్సై, కానిస్టేబుల్ శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవంఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సి ఓ ఓ రాఘవేందర్ రెడ్డిచేతుల మీదుగా ఘనంగా జరిగింది,ఈ సందర్భంగాసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిమాట్లాడుతూ... "నేటి నిరుద్యోగ అభ్యర్థులను రేపటి అధికారులుగా చూడాలన్నదే నా సంకల్పం" అని "గ్రామాల్లో ప్రతిభ ఉందికానీ అవకాశాలు కొరత కూడా ఉంది,ఆ అవకాశాల కొరతను భర్తీ చేయడానికే ఈ ఉచిత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం అని,మీరు నేడు ఆర్థిక పరిస్థితులతో ఇబ్బందులు పడుతున్న అభ్యర్థులు,కానీ రేపు మిమ్మల్ని అధికారులుగా మలోచేందుకే ఈ ప్రయత్నం అని,మన గ్రామీణ ప్రాంత నిరుద్యోగుల పరిస్థితి ఎలా ఉంటుందో స్వయంగా ఎదుర్కొన్న వ్యక్తిగా మీలో ఒకడిగా ఆలోచించి, పట్టుదల ఉన్న యువతకు పరిస్థితులు అడ్డంకి కాకూడదనేప్రతి మండల కేంద్రంలో గ్రామీణ అందుబాటులో ఉచిత శిక్షణ ఉద్యోగం ఒక నియామకం మాత్రమే కాదని,అది కుటుంబ గౌరవం, సమాజంలో గుర్తింపు,సేవా బాధ్యత అని పేర్కొన్నారు,ఉచిత శిక్షణ కేంద్రాల ఏర్పాటుతో పాటు అవసరమైన వసతులు అందిస్తూ గ్రామీణ నిరుద్యోగ యువతకు మరింత అండగా నిలుస్తామని తెలిపారు..అనంతరం అతిథులు మాట్లాడుతూ..గ్రామీణ యువతకు అందుబాటులో అవకాశాల వేదికలను సృష్టిస్తున్న సుంకిరెడ్డి గారి కృషి అభినందనీయం,సుంకిరెడ్డి గారు చేపడుతున్న ఈ కార్యక్రమం కేవలం శిక్షణ కేంద్రం మాత్రమే కాదు,గ్రామీణ యువత జీవితాలను మార్చే గొప్ప కార్యక్రమంగా కొనియాడారు,ఫీజులు కట్టలేక కలలు వదులుకునే పేదింటి విద్యార్థులు ఇలాంటి ఉచిత శిక్షణ కేంద్రాలు భవిష్యత్ ఆశాకిరణలుగా నిలుస్తున్నాయని,చాలామంది అవకాశాల లేమితో వెనకబడుతున్నారు,ఇలాంటి



కార్యక్రమాలు వారిలో ఆత్మవిశ్వాసం నింపుతున్నాయి,సుంకిరెడ్డిసేవా దృక్పథం రాజకీయాలకు అతీతమని,యువత భవిష్యత్తుపై బాధ్యతతో చేస్తున్న కృషి నిజంగా అభినందనీయంఅని పేర్కొంటూ,ఈ శిక్షణ కేంద్రం నుంచి పెద్ద ఎత్తున భవిష్యత్ పోలీస్ అధికారులు రావాలి... అదే ఈ కార్యక్రమానికి నిజమైన గౌరవం" ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు.శిక్షణ కేంద్రంలో చేరిన విద్యార్థులు మాట్లాడుతూ...తమలాంటి గ్రామీణ నిరుద్యోగ యువతకు ఇది గొప్ప అవకాశం అని,మా పరిస్థితుల్లో కోచింగ్ అనేది మాకు చాలా ఖర్చుతో కూడుకున్న పరిస్థితి అని,ఇలాంటి పరిస్థితుల్లో మాకు సుంకిరెడ్డిసహకారంతో గొప్ప అవకాశం లభించింది అని,ఉద్యోగం సాధించి ఈ నమ్మకాన్ని నిలబెడతాం" అంటూ, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలుతెలియజేశారు. ఈకార్యక్రమంలోపాఠశాలపధానోపాధ్యాయురాలు( పసున్న,జీూజ చైర్మన్ సదానందం గౌడ్,సీనియర్ పాత్రికేయులు ప్రహ్లాద్,పరిపూర్ణం,శ్రుతిలయ అకాడమీ చైర్మన్ చిత్తరంజన్ దాస్ తో పాటుఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంటల నార్పుతున్న సర్పంచ్

## దున్నా. శ్రీనివాస్.



**నడిగూడెం ,ఏప్రిల్ 28 ( మీడియా టుడే):**
నడిగూడెం మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రక్కనగల రాజావారు నిర్మించిన బావి వద్ద చెత్తాచెదారంతో పూడిపోగా అట్టి చెత్తకు అర్ధరాత్రి 12 గంటల సమయంలో ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని మంటలు రావటంతో చుట్టుపక్కల ప్రజలు చూసి సర్పంచ్ కు పోలీస్ వారికి సమాచారం అందించడంతో వెంటనే ఆ ప్రాంతానికి చేరుకొని ప్రజలు, పోలీసులు సర్పంచ్ దున్నా శ్రీనివాస్ మంటలు ఆర్పటంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు.బావి చుట్టుపక్కల నాలుగైదు గడ్డివాములు ఉండటంతో గడ్డివాములకు మంటలు అంటుకుంటే భారీ ప్రమాదాలు జరిగేదేమోనని ప్రజలు ఆందోళన చెందారు. కోదాడ నుండి ఫైర్ ఇంజన్ వచ్చి పూర్తి స్థాయిలో మంటలు ఆర్పటంతో ప్రమాదం తప్పడంతో ప్రజలు ఊపిరి పిలుచుకున్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రతాపరెడ్డి, శ్రీను,గ్రామస్తులు శ్రీనివాస్ రెడ్డి, అనిల్, శ్రీనివాస్, పారేపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి ముందుకు రావడం అభినందనీయం

## ఆలయ కమిటీ అధ్యక్షులు కొత్త భాస్కర్ గౌడ్



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా: కీసర ఎప్రిల్ 28**
కీసర సర్కిల్ బండ్లగూడ శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి నమానా హోటల్ యాజమాని రాజు ముందుకు రావడం అభినందనీయమని ఆలయ కమిటీ అధ్యక్షులు కొత్త భాస్కర్ గౌడ్ ప్రశంసించారు. దేవాలయ పెయింటింగ్ కొరకై 1,90,000 విరాళంగా అందించిన రాజు అనుపమ దంపతులకు స్వామివారి ఆశీస్సులు ఉండాలని, వారిని శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదం అందజేసి ఆలయ కమిటీ తరఫున వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గండి యాదగిరి గౌడ్, ఊట్కూరి నరసింహ గౌడ్, దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి బోయిని రాజు, గండి అంజయ్య గౌడ్, వినయ్ గౌడ్, గోవింద్ సింగ్, భవాని సింగ్, గండి ప్రవీణ్ గౌడ్, పల్లె సాయి కృష్ణ గౌడ్, కనకయ్య, కిషన్ ప్రసాద్, ఆలయ పూజారి రఘు చందన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# మత్తుకు బానిసలై జీవితాలను చిత్తు చేసుకోవద్దు : డిఎస్పీ ఆదినారాయణ.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్28(మీడియా టుడే):**
కొత్తగూడెం పట్టణ పరిధిలో వివిధ సందర్భాల్లో గంజాయి సేవిస్తూ పట్టుబడిన యువకులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో డిఎస్పీ ఆదినారాయణ ఆధ్వర్యంలో మంగళవారం కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. కొత్తగూడెం టౌన్ తో పాటు చుంచుపల్లి లక్ష్మీదేవి పల్లి పోలీస్ స్టేషన్ లో పలు సందర్భాల్లో గంజాయి సేవిస్తూ పట్టుబడి కేసులను నమోదు అయిన యువకులను పిలిపించి వారి తల్లిదండ్రుల సమక్షంలో ఈ కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని డిఎస్పి నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ,గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలై యువకులు తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై ఎల్లప్పుడూ ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచించారు.యువత చెడు



అలవాట్లకు దూరంగా ఉంటూ మంచిగా చదువుకొని తమ తల్లిదండ్రులకు,తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గారి సారథ్యంలో ఇకపై కొత్తగూడెం పట్టణ పరిసర ప్రాంతాల్లో నిరంతరం గస్తీని పెంచి ప్రత్యేక తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఎవరైనా అక్రమంగా గంజాయి సరఫరా చేస్తునట్లు గానీ,సేవిస్తున్నట్లు గానీ సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోపంగా ఉంచుతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం టూ టౌన్ సిఐ ప్రతాప్, చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు,వన్టౌన్ సిఐ కరుణాకర్,త్రీటౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి,ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

మీడియా టుడే

బుధవారం, ఏప్రిల్ 29, 2026

# పెట్రోల్, డీజిల్ బ్లాక్ మార్కెటింగ్, కృత్రిమ కొరతపై నిఘా

### పెట్రోల్, డీజిల్ నిల్వలపై ప్రజలు ఆందోళన చెందవద్దు

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి:**

ఖమ్మం : పెట్రోల్, డీజిల్ బ్లాక్ మార్కెటింగ్, కృత్రిమ కొరతపై నిఘా వుందని, ప్రజలు ఆందోళన చెందవద్దని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్కడైనా పెట్రోల్ బంకుల్లో ఇంధనం వున్నప్పటికి లేదని నిరాకరించినా, లేదా అధిక ధరలకు విక్రయించినా, వెంటనే స్థానిక పౌరసరఫరాల అధికారులకు లేదా పోలీసులకు ఫిర్యాదు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అన్నారు.జిల్లాలో పెట్రోల్, డీజిల్ లేదని, ఏ ఒక్కరూ భయపడాల్సిన పనిలేదని,ఎవరూ అపోహలు నమ్మి పెట్రోల్, డీజిల్ నిల్వ చేసుకోవద్దని, అవసరమైన మేరకే కొనుగోలు చేయాలని కోరారు. ఇంధన సరఫరాలో అంతరాయం కలగకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

## ఐకెపి వద్ద కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ బాగానల్ల విజయ మోహన్

**మర్కుక్ ఏప్రిల్ 28 (మీడియా టుడే)**



మండలంలోని పలు గ్రామాల్లో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు సెంటర్లు ప్రారంభోస్సవం 1. అంగడికిష్టాపూర్ 2. ఎర్రవల్లి 3. శివ వెంకటాపూర్ సెంటర్లను వంటి మామిడి మార్కెట్ చైర్మన్ బాగానోళ్ల విజయమోహన్ ప్రారంభిచటం జరిగింది ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ లు కాసుల కొండల్ రెడ్డి ,నారన్నగారి కవిత రామ్మోహన్ రెడ్డి, తుమ్మల కనకయ్య, మండల ప్రత్యేక అధికారి వీ.సాగర్ , ఎంపీడీవో దీ. అశోక్, =× బాలయ్య, ఖజూఎ యాదగిరి ఎఎ విజయ ఎఎ కవిత జశ్శు లు దివ్య. బాలమణి. స్వాతి. గ్రామ సంఘము అధ్యక్షులు రైతులు గ్రామ పెద్దలు ప్రభాకర్ రెడ్డి మాజీ సర్పంచ్ భాగ్య బిక్షపతి, బోయిన స్వామి పెద్దోళ్ల వెంకటయ్య,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కిశోర్ బాలికలతో మానవ వనరుల కార్యక్రమం

**మెదక్ జిల్లా (మీడియా టుడే) ఏప్రిల్ 28**



వెల్దుర్తి మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ (×జఖూ), ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కిశోర్ బాలికలతో మానవ వనరుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలకు చిన్న వయసులో తీసుకునే తప్పు నిర్ణయాలు జీవితాంతం ప్రభావం చూపుతాయని, బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాలను వివరించారు. ముఖ్యంగా టీనేజ్ ప్రెగ్నెన్సీపై ప్రత్యేక అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు జరిగితే 1098 కు సమాచారం అందించాలని సూచించారు. బాలల హక్కుల రక్షణ కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమానికి ఎంపీడీవో ఉమాదేవి, ఇంచార్జ్ తాసిల్దార్ శ్రీనివాస్, ఎస్సై రాజు హాజరై బాలికలకు సూచనలు చేశారు. అలాగే ఐసీడీఎస్ సూపర్వైజర్ సంధ్య, హెల్త్ సూపరింటెండెంట్ శిరీష, ఏపీఎం సుభాష్ గౌడ్, సీసీలు సుల్తానా, విజయలక్ష్మి, లక్ష్మణ్, స్వప్న, ఎంఎస్ అధ్యక్షురాలు రూప, ఎంఎస్ఏ గీతా, ఎంసీవో గంగాధర్, అంగన్వాడీ టీచర్లు, వీవోఏలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆన్లైన్ ద్వారా జన గణనను స్వీయ నమోదు

### భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు

**జయశంకర్ భూపాలపల్లి మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28**



భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆన్‌లైన్ ద్వారా జనగణనను స్వీయ నమోదు చేసుకున్న భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు.ఈ నెల 26న జిల్లా వ్యాప్తంగా జనగణన స్వీయ గణన డిజిటల్ నమోదు కార్యక్రమం ప్రారంభమైన సందర్భంగా మంగళవారం శాసన సభ్యులు క్యాంపు కార్యాలయంలో స్వీయ గణన ప్రక్రియను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.ప్రజలు స్వీయ గననలో తమ వివరాలు నమోదు చేసుకోవడం వల్ల సమయం ఆదా అవుతుందని అన్నారు. సెల్ఫ్ ఎన్యూమ రేషన్ కొరకుష్ట్రttps:se. census.gov.in లింక్ ఓపెన్ చేసి మొబైల్ నంబర్ నమోదు చేయాలని, ఓటిపి నమోదు చేసి జిల్లా, పట్టణం, గ్రామం, పిన్ కోడ్ నమోదు చేయాలని తెలిపారు. ఆన్లైన్ ద్వారా స్వీయ గణణలో ప్రతి ఒక్కరూ తమ వివరాలను నమోదుచేసుకోవాలనిసూచించారు. జిల్లలో మే 10వ తేదీ వరకు స్వీయ గణన జరుగుతుందని తదుపరి మే 11వ తేదీ నుండి ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటికి వచ్చి వివరాలు సేకరిస్తారని, ఎన్యూమ రేటర్లుకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసిన సమయంలో వచ్చిన ఐడి నంబర్ తెలియచేయాలని సూచించారు. సెల్ఫ్ ఎన్యూమ రేషన్ చేసిన ప్రతి ఒక్కరూ ఐడి నంబర్‌ను తెలిపారు.జిల్లా ప్రజలు అందరూ జనగణన కార్యక్రమంలో తమ వివరాలు నమోదుచేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సీపీఓ జవహర్, డిప్యూటీ ఎస్ఓ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# టేకులపల్లి కెసిఆర్ టవర్స్ డబుల్ బెడ్ రూమ్‌లో ఘనంగా జరిగిన ఇందిరమ్మ చీరల పంపిణి



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి:**

ఖమ్మం : వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, డీసీసీ ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి సూచనల మేరకు 7వ డివిజన్ కెసిఆర్ టవర్స్ లో పేద, మధ్యతరగతి మహిళల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన నాయకులు మాట్లాడుతూ, మహిళల గౌరవం, ఆర్థిక భద్రతకు ఇటువంటి పథకాలు ఎంతో తోడ్పడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం మహిళల అభివృద్ధికి కట్టుబడి ఉందని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అర్హులైన మహిళలకు చీరలను పంపిణి చేయడం చేశారు. ఈ కార్యక్రమంలో కె కె సి జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ పటేల్, 7వ డివిజన్ నాయకులు పొదిల బిక్షం,చింతల ఉపేందర్, సక్రు, మెరుగు వెంకట్ నాయుడు, రవి, చాందిని, షహనాజ్, పొదిల బిక్షం ,విప్లవ కుమార్ చింతల ఉపేందర్ ,తేజావత్ సక్రు నాయక్ , నాయుడు, ఎస్.కె.చాందిని ,ఎస్.కె.సైనాజ, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మధు మృతి జర్నలిస్టు రంగానికి తీరని లోటు

### ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడుగుంట్ల బిక్షం గౌడ్



**మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 28:**

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పి ఆర్ ఓ మారబోయిన మధుసూదన్ ఆకస్మిక మరణం జర్నలిస్టు రంగానికి తీరని లోటని గరిడేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడుగుంట్ల బిక్షం అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన గరిడేపల్లి లో జరిగిన ప్రెస్ క్లబ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తీవ్రమైన గుండెపోటుతో మధుసూదన్ మృతి చెందిన వార్త తెలిసి జర్నలిస్టు వర్గాలు దిగ్భ్రాంతికి గురయ్యాయని పేర్కొన్నారు. ఆయన మరణం మీడియా రంగానికి మాత్రమే కాకుండా ప్రజా సంబంధాల వ్యవస్థకు కూడా పెద్ద నష్టమని తెలిపారు.మధు మృతిపై ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. మధుసూదన్ జర్నలిజం రంగంలో విశేష అనుభవం కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఈనాడు, ఆంధ్రజ్యోతి వంటి ప్రముఖ పత్రికల్లో సీనియర్ జర్నలిస్టుగా పనిచేస్తూ వార్తల సేకరణ, విశ్లేషణలో ప్రత్యేక ముద్ర వేశారని గుర్తుచేశారు.తన వృత్తి జీవితంలో నిబద్ధత, నిజాయితీ, క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇచ్చిన పాత్రికేయుడిగా మధుసూదన్ నిలిచారని అన్నారు. సహచర జర్నలిస్టులతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, యువ పాత్రికేయులకు మార్గదర్శకుడిగా వ్యవహరించారని తెలిపారు. జర్నలిజం విలువలను కాపాడటంలో ఆయన పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు.తర్వాత ప్రభుత్వ వ్యవస్థలో చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టి ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలను చేరవేయడంలో సమర్థవంతంగా పనిచేశారని పేర్కొన్నారు. తన బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తూ అధికార యంత్రాంగం, మీడియా మధ్య వారధిగా నిలిచారని గుర్తుచేశారు.మధుసూదన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఇటువంటి క్లిష్ట సమయంలో వారికి ధైర్యం, మనోబలం కలగాలని భగవంతుని ప్రార్థించారు. జర్నలిస్టు సమాజం మొత్తం వారి కుటుంబానికి అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ గరిడేపల్లి మండల జర్నలిస్టులు. ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పెండెం సుందరయ్య గౌడ్, సైదిరెడ్డి ఈనాడు, గుంటూరు రాము మనతెలంగాణ, కొంపల్లి కృష్ణారావు మనతెలంగాణ, గోరంట్ల శ్రీనివాస్ సూర్య సేన, ఏ.రహిమాన్ నవ భూమి, కోట వీరస్వామి మనంసాక్షి, ఉపేందర్ మెట్రో, త్రిపురం లక్ష్మారెడ్డి నిజం చెప్తాం, మేకపోతుల అప్పయ్య గౌడ్ సంచలన వార్త, నివాళులర్పించారు.

# పెట్రోల్ కోసం కార్మికుల ఆందోళన

### - అర్ధరాత్రి వరకు రోడ్డుపై పడిగాపులు

**మణుగూరు ,ఏప్రిల్ 28(మీడియా టుడే):**



సింగరేణి,మణుగూరు ఏరియాలో పెట్రోల్ కొరత తీవ్రరూపం దాల్చింది. లీటర్‌కు రూ.143 వరకు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలతో కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఒక వైపు ప్రభుత్వం పెట్రోల్ సరిపడా నిల్వలు ఉన్నాయని చెబుతుండగా,మరోవైపు స్థానికంగా పెట్రోల్ పంపిణీ సిండికేట్ రూపంలో సాగుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో కార్మికులు అర్ధరాత్రి వరకు రోడ్డుపైనే నిలబడి పెట్రోల్ కోసం పడిగాపులు కాచాల్సిన పరిస్థితి ఏర్పడింది.పెట్రోల్ కొరత ప్రభావంతో రవాణా వ్యవస్థ నిలిచిపోయే పరిస్థితి నెలకొంది. అత్యవసర సేవలైన అంబులెన్సులు కూడా ఇంధనం లేక నిలిచిపోతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇంధన సంక్షోభం కొనసాగితే నిత్యావసర సరుకుల ధరలు పెరిగే అవకాశముందని వ్యాపారులు హెచ్చరిస్తున్నారు.ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని సిండికేట్‌ను అరికట్టాలి... సామాన్యులకు అందుబాటు ధరలో ఇంధనం అందించాలి అని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.ఇక ఆలస్యం చేస్తే పరిస్థితి మరింత విషమించే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## సీనియర్ జర్నలిస్ట్,డిప్యూటీ సీఎం మల్లు భట్టి పిఆర్ ఓ మధుసూదన్ సేవలు మరువలేనివి

### మధుసూదన్ సంతాప సభలో టి జే ఎఫ్ నేతలు

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి:**





ఖమ్మం: డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పిఆర్ ఓ మధుసూదన్ సేవలు మరువలేని వని, పత్రిక రంగంలో జర్నలిస్టుగా మారగాని మధుసూదన్ తనకంటూ ఒక గుర్తింపు సంపాదించుకున్నారని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టిజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం మారగాని మధుసూదన్ సంతాప సభ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన సభలో చిర్రా రవి, వెన్నబోయిన సాంబశివరావు లు మాట్లాడారు. ఖమ్మం జిల్లాలో ఆంధ్రజ్యోతి బ్యూరో గా అదేవిధంగా వివిధ దినపత్రికలలో మధుసూదన్ పని చేశారని, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పిఆర్ఓ ప్రస్తుతం విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మృతి చందడం బాధాకరమని అన్నారు. మధుసూదన్ మృతి జర్నలిస్టు సమాజానికి తీరని లోటని, చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ సందర్భంగా మధుసూదన్ చిత్రపటం వద్ద జర్నలిస్టులు పుష్పగుచ్ఛాలు ఉంచి ఘన నివాళులు అర్పించి సంతాపాన్ని తెలియజేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, వనం నాగయ్య,ప్రెస్ క్లబ్ కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు రేపాక యాదిగిరి , పులి శ్రీను,వర్కింగ్ సెక్రెటరీ వెంకట్ రెడ్డి , సహాయ కార్యదర్శి మూలా జీవన్ రెడ్డి, రోసి రెడ్డి, మోదుగు శ్రీధర్,ఆర్.కే. ,ప్రసాద్, ప్రచార కార్యదర్శి నల్లమోతు శ్రీను,బోడ పట్ల సతీష్,తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిటిలో శాస్త్రవేత్తలు కార్యక్రమం

### ఖరీఫ్ సీజన్ సన్నద్ధతపై అవగాహన

**సంగారెడ్డి జిల్లా (మీడియా టుడే) , ఏప్రిల్ 29:**



ఖరీఫ్ (వానాకాలం) సీజన్‌కు రైతులను సిద్ధం చేయడానికి "రైతు ముంగిటిలో శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని ఏప్రిల్ 29న ఉదయం 8:30 గంటలకు కొండాపూర్ మండలం హరిదాస్పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యంగా రైతులకు అవసరం మేరకే రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం, పంట మార్పిడి వల్ల కలిగే ప్రయోజనాలు, మార్కెట్లో గిరాకీ ఉన్న విత్తన రకాలపై అవగాహన కల్పించనున్నారు. అదేవిధంగా సాగునీటి ఆదా పద్ధతులు, సేంద్రియ వ్యవసాయం ప్రాధాన్యంపై నిపుణులు వివరించనున్నారు.ఈ కార్యక్రమానికి టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు మండలంలోని ప్రజా ప్రతినిధులు, రైతులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆత్మ కమిటీ చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్లకొండ ప్రభు కోరారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**నారాయణఖేడ్ ఏప్రిల్ 28:--**
ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు.మంగళవారం నారాయణఖేడ్ మండలం తుర్కపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నిర్వహణ విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు. రిజిస్టర్లు తనిఖీ చేయడంతో పాటు ల్యాబ్, ఫార్మసీ తదితర విభాగాలను పరిశీలించారు.ఆసుపత్రికి వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. గర్భిణులతో ప్రత్యేకంగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలు, చెకప్‌లు క్రమం తప్పకుండా జరుగుతున్నాయా అనే విషయాలను తెలుసుకున్నారు.ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా, అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయా అనే అంశాలపై సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు మరియు ఇతర అత్యవసర మందులు అందుబాటులో ఉన్నాయని మెడికల్ ఆఫీసర్ తెలిపారు.ప్రతి రోజు ఇన్‌పేషెంట్స్, ఔట్‌పేషెంట్స్ సంఖ్య, గర్భిణీల చెకప్‌లు, అందుబాటులో ఉన్న పరీక్షలు, ప్రతి నెల జరిగే ప్రసవాల సంఖ్య తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించడం ద్వారా ప్రజల్లో విశ్వాసం పెంపొందించాలన్నారు. ముఖ్యంగా సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగేలా వైద్యులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి, ఎంపీడీవో, మెడికల్ ఆఫీసర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ్ కుమార్ రెడ్డిని విమర్శించే అర్హత నరసింహారెడ్డి, రఘు లకు లేదు

**ఉత్తమ్ కుమార్ రెడ్డికి భేషరతుగా క్షమాపణ చెప్పాలి - బీఆర్ఎస్ పార్టీకి రాజకీయ నైతిక విలువలు లేవు**

**రాజకీయాలలో వ్యక్తిగత విమర్శలకు తావులేదు- వరప్రసాదరెడ్డి**



**కోదాడ, ఏప్రిల్ 28 (మీడియా టుడే)-:**
కోదాడ రాష్ట్ర నీటిపారుదల పౌర సంబంధాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని విమర్శించే అర్హత బీఆర్ఎస్ నాయకులు ఒంటెద్దు నర్సింహారెడ్డి పిల్లుట్ల రఘు లకు లేదని వారి స్థాయి మరిచి విమర్శిస్తే కాంగ్రెస్ పార్టీ కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఊరుకోరని కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఇర్లా సీతారామిరెడ్డి ముదిరాజు సంఘం రాష్ట్ర నాయకులు బాషిపోయిన భాస్కర్ లు ఖండించారు మంగళవారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో వరప్రసాద్ రెడ్డి నివాసగృహములో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజూర్నగర్ కు చెందిన పిల్లుట్ల రఘు అనే వ్యక్తి బీఆర్ఎస్ లో చేరుతున్న సందర్భంగా ఆ పార్టీ నాయకులు ఒంటెద్దు నరసింహారెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పై దుర్మార్గంగా మాట్లాడడం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలను తీవ్ర ఆగ్రహానికి గురిచేస్తుందన్నారు. అలాగే ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎన్నికల్లో పోటీ చేసిన శాసనసభ ఎన్నికల్లో, ఎంపీ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ మెజార్టీ వచ్చిందన్నారు. గ్రామంలో ఏమి చేయలేక ఒక ముఠాగా ఏర్పడి దోచుకున్న చరిత్ర ఒంటెద్దు నరసింహారెడ్డిది అన్నారు. ముఖ్యమంత్రి మంత్రులపై అర్థరహిత విమర్శలు చేస్తే కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని అన్నారు. కోదాడ నియోజకవర్గంలో హుజూర్నగర్ నియోజకవర్గాలలో వారి పర్యటనలు కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకొని తిరగనివ్వరని హెచ్చరించారు ఈ ఇరువురు నాయకులు స్థాయిని గుర్తుంచుకొని మాట్లాడాలని లేనిపోని విమర్శలు చేస్తే కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఈడ్చి రోడ్డుకు కొడతారని హెచ్చరించారు.ఉత్తమ్ కుమార్ రెడ్డి అవినీతి మచ్చలేని అనేక అభివృద్ధి పనులను ప్రజలు గమనిస్తున్నారన్నారు. హుజూర్నగర్ నియోజకవర్గం 200 కోట్లతో నిర్మిస్తున్న 2160 ఇండ్లు కంటికి కనిపించట్లేదా, ఎన్నో లిఫ్ట్ ఇరిగేషన్లను అభివృద్ధి చేయడం కూడా దుర్మార్గమా అని అన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేని మీరు దుర్మార్గులని ఇప్పటికైనా అబద్దపు అసత్య ప్రచారాలు మానుకోవాలన్నారు. ఎమ్మెల్యేగా ఎంపీగా మంత్రిగా హుజూర్నగర్, కోదాడ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పై చేసిన విమర్శలను తాము వదిలేది లేదని ఈ విషయంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పాటు కోర్టు నోటీసులు కూడా అందిస్తామన్నారు. ఒంటెద్దు నరసింహారెడ్డి వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి కి బహిరంగ క్షమాపణలు చెప్పాలని లేని పక్షంలో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. అనంతరం పట్టణ పోలీస్ స్టేషన్లో ఒంటెద్దు నరసింహారెడ్డి పిల్లుట్ల రఘు పై ఫిర్యాదు చేశారు. ఈ విలేకరుల సమావేశంలో గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య ఉపసర్పంచ్ ఇర్లా జయసింహారెడ్డి, గణపవరం గ్రామ సర్పంచ్ బల్లుగు స్నేహ దుర్గయ్య రామలక్ష్మీ పురం సర్పంచ్ గంగిరెడ్డి తులసమ్మ కన్నా రెడ్డి, కూచిపూడి తండా సర్పంచ్ హాజీ నాయక్, దొరకుంట గ్రామ సర్పంచ్ పాలకీ సురేష్ కాంగ్రెస్ నాయకులు మండలపు శేషు, ఈర్ల నరసింహారెడ్డి, పులి ఇస్సాకు, ప్రసాద్ రెడ్డి,ముకుంద,కాంగ్రెస్ పార్టీ గుడిబండ గ్రామ అధ్యక్షులు ఎస్కే రఫీ, తదితరులు పాల్గొన్నారు.

# షిఫ్టింగ్ పేరుతో శిక్ష, నల్లచెరువులో నరకయాతన

**"షిఫ్ట్ చేస్తే సరిపోదు... సదుపాయాలు కల్పించాలి!" ఉప్పల్ బస్ స్టాప్‌లపై ప్రజల ఆగ్రహం**

**"షిఫ్ట్ చేశారు... సదుపాయాలు మరిచారు!" ఉప్పల్ బస్ స్టాప్‌ల దుస్థితి**

**- మూత్రశాలలు లేవు, తాగునీరు లేదు, షెల్టర్ సరిగా లేదు, లైటింగ్, భద్రత లోపం, బోర్డులు కనిపించవు**

**ఉప్పల్, ఏప్రిల్ 28 (మీడియా టుడే ప్రతినిధి):**
ఉప్పల్ చౌరస్తాలో ఉన్న బస్ స్టాప్‌లను నల్లచెరువు ప్రాంతానికి తరలించిన తరువాత ప్రయాణికుల సమస్యలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. ఎలివేటెడ్ కారిడార్ పనుల నేపథ్యంలో ఈ మార్పు చేపట్టినా, ప్రాథమిక సదుపాయాలు కల్పించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది.వరంగల్, హనుమకొండ, యాదగిరిగుట్ట వైపు వెళ్లే ప్రయాణికులు ప్రస్తుతం నల్లచెరువు వద్దే బస్‌ల కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే అక్కడ మూత్రశాలలు, మరుగుదొడ్లు, తాగునీటి వంటి అత్యవసర సదుపాయాలు లేకపోవడంతో మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.షెల్టర్ ఉన్నప్పటికీ అది సరైన రీతిలో లేకపోవడంతో ఎండలోనూ, వర్షంలోనూ ప్రయాణికులకు రక్షణ లేకుండా పోతోంది. బస్ స్టాప్ బోర్డులు స్పష్టంగా కనిపించకపోవడం వల్ల కొత్తగా వచ్చే ప్రయాణికులు గందరగోళానికి గురవుతున్నారు.రాత్రి సమయంలో సరైన లైటింగ్ లేకపోవడంతో చీకట్లో ప్రయాణికులు భయాందోళనలకు



గురవుతున్నారు. భద్రతా సిబ్బంది లేకపోవడంతో మహిళలు, ఒంటరిగా ప్రయాణించే వారు మరింత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రోజూ వందలాది మంది ఈ మార్గాన్ని వినియోగిస్తున్నప్పటికీ, కనీస సదుపాయాలు లేకపోవడం పట్ల ప్రజలు మండిపడుతున్నారు.



**- వెంటనే చేపట్టాల్సిన చర్యలు: ప్రజల డిమాండ్**
నల్లచెరువు బస్ స్టాప్ వద్ద తక్షణమే తాత్కాలిక మూత్రశాలలు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి. శుద్ధమైన తాగునీటి సదుపాయం కల్పించాలి. ఉన్న షెల్టర్‌ను విస్తరించి, బలపరచాలి. స్పష్టంగా కనిపించే విధంగా బస్ స్టాప్ బోర్డులు ఏర్పాటు చేయాలి. రాత్రి వేళల్లో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేసి, భద్రత కోసం పోలీసు లేదా భద్రతా సిబ్బంది నియమించాలి.

**- ప్రజాప్రతినిధులు స్పందించాలి... లేదంటే ఆందోళన తప్పదు**
ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించకపోతే, స్థానికులు ఆందోళనలకు సిద్ధమవుతున్నట్లు హెచ్చరిస్తున్నారు. ప్రజల ప్రాథమిక అవసరాలను పట్టించుకోకపోతే పెద్దఎత్తున నిరసనలు తప్పవని స్పష్టం చేస్తున్నారు.

# గ్రీవెన్స్ సెల్ ఫిర్యాదుకు వెంటనే స్పందించిన అధికారులు

**- ఉపాధి హామీ పనులకు ఊరట**



**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 29,మీడియా టుడే.**
ఖానాపూర్ మండలం ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో గ్రామీణ ప్రజలు ఉపాధి హామీ పనులు నిర్వహించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని గుర్తించిన సర్పంచ్ ఆబోతు శ్రీలత అశోక్ యాదవ్ గారు ఇటీవల గ్రీవెన్స్ సెల్‌లో జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేశారు.ప్రస్తుతం అమలులో ఉన్న పనులు ప్రజలకు, రైతులకు పెద్దగా ఉపయోగపడటం లేదని, తీవ్ర ఎండల్లో పని చేయడం కష్టంగా మారిందని ఫిర్యాదులో వివరించారు. ఉపాధి హామీ పథకాన్ని ప్రజలకు మరియు రైతులకు నిజంగా ఉపయోగపడే విధంగా అమలు చేయాలని, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి, సర్పంచ్ సూచించిన విధంగా ప్రజలకు, రైతులకు ఉపయోగపడే పనులను ఆమోదిస్తూ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కి, డీపీఓ గారికి, ఎంపీడీవో కి మరియు మండల స్థాయి అధికారులందరికీ సర్పంచ్ ఆబోతు శ్రీలత అశోక్ యాదవ్ గారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# 'కత్రం కబడ్డీ లీగ్' మండలాల వారి పోటీలు విజయవంతం



**కోదాడ, ఏప్రిల్ 28 (మీడియా టుడే)-:**
కోదాడలోని కత్రం చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'కత్రం కబడ్డీ లీగ్ సీజన్ 1 మండల స్థాయి పోటీలు విజయవంతంగా ముగిశాయి. ఈ నెల 16న కోదాడ నియోజకవర్గ పరిధిలో సూర్యాపేట కబడ్డీ అసోసియేషన్ నిర్వహణలో ప్రారంభమైన ఈ పోటీలు వరుసగా కోదాడ, అనంతగిరి, నడిగూడెం, మోతే, చిలుకూరు, మునగాల, కోదాడ మున్సిపాలిటీల్లో నిర్వహించారు. ఈ పోటీల్లో కోదాడ మండల విజేతగా గణపవరం, అనంతగిరి మండల విజేతగా గోల్ తండా, నడిగూడెం మండల విజేతగా బృందావనపురం, మోతే మండల విజేతగా సిరికొండ, చిలుకూరు మండల విజేతగా నారాయణపురం, మునగాల మండల విజేతగా బరాఖత్ గూడెం జట్లు నిలిచాయి. కోదాడ మున్సిపాలిటీ స్థాయి విజేతగా తమ్మరబండ పాలెం జట్టు విజేతగా నిలిచింది. ప్రతి మండల విజేతకు రూ.20 వేల నగదు బహుమతితో పాటు ట్రోఫీ, రెండో స్థానంలో నిలిచిన జట్టుకు రూ.15 వేల నగదు బహుమతి, ట్రోఫీ అందించారు. అలాగే మండల స్థాయిలో పోటీల్లో పాల్గొన్న జట్లనుంచి మెరుగైన క్రీడాకారులను ఎంపిక చేసి ప్రతి మండలం నుంచి రెండు జట్లను నియోజకవర్గ స్థాయికి ఎంపిక చేశారు. ఈ 14 జట్లతో మే 4, 5 తేదీల్లో కోదాడలో నియోజకవర్గ స్థాయి పోటీలు నిర్వహిస్తారు.

# గంజాయి విక్రయాలపై పోలీసుల దాడి

**- వ్యక్తి అరెస్ట్, పలువురిపై కేసు నమోదు**



**మణుగూరు ,ఏప్రిల్28(మీడియా టుడే):**
న్యూ పద్మగూడెం ప్రాంతంలో గంజాయి విక్రయం జరుగుతున్నట్టు వచ్చిన సమాచారం మేరకు పోలీసులు మంగళవారం ఉదయం దాడులు నిర్వహించారు. మిడియం గోవింద్ (తండ్రి: మల్లయ్య) నివాసంలో తనిఖీలు చేపట్టగా సుమారు 1.085 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల విచారణలో గోవింద్ గుట్టుమల్లారానికి చెందిన గుట్ట సాయి వద్ద నుంచి గంజాయి కొనుగోలు చేసి విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నాడు. అలాగే సత్తుపల్లి ప్రాంతానికి చెందిన జుజునూరి సింహాద్రి, సందీప్‌లకు గంజాయి సరఫరా చేస్తున్నట్లు వెల్లడించాడు.ఈ మేరకు గోవింద్‌తో పాటు గుట్ట సాయి, జుజునూరి సింహాద్రి, సందీప్‌లపై కేసు నమోదు చేశారు.ఈ నెట్‌వర్క్‌పై మరింత దర్యాప్తు కొనసాగుతోందని ,మిడియం గోవింద్‌ను అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.గంజాయి వంటి మాదక ద్రవ్యాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని, ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను పోలీసులు కోరారు.

# బిఆర్ఎస్ సమీక్షా సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులు



**జయశంకర్ భూపాలపల్లి మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28:**
ఉమ్మడి వరంగల్ జిల్లాలో పార్టీ సభ్యత్వ నమోదు,ప్రతి గ్రామం, వార్డులో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయడంపై అదే విదంగా రానున్న కార్పొరేషన్ ఎన్నికలపై దృష్టి సారిస్తూ హైదరాబాద్ నానక్రామ్ గూడలో కేటీఆర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ నేతలతో కలిసి పాల్గొన్నారు. భూపాలపల్లి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ ఉ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103

## రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన జిల్లా విద్యార్థులు

### జిల్లా కలెక్టర్ కె.హరిత



కొమురం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 28(మీడియా టుడే)

రాష్ట్రస్థాయి జూనియర్ షూటింగ్ బాల్ పోటీలలో జిల్లా విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి జూనియర్ షూటింగ్ బాల్ పోటీలలో జిల్లాలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో 10 వ తరగతి పూర్తి చేసిన విదార్థినిలు ఈనెల 25 నుండి 27వ తేదీ వరకు భువనగిరి జిల్లా మొతుకుర్ మండలంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తరుపున పాల్గొని రాష్ట్ర స్థాయి లో కాంస్య పతకం సాధించారని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో ఈడ రంగంలో మరింత రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు ఉత్తమ శిక్షణ ఇచ్చి పతకాలు సాధించడంలో కృషి చేసిన డి వై ఎస్ ఓ అష్ఫక్ హైమద్, పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ మల్లీశ్వరి సేవలు అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో షూటింగ్ బాల్ రాష్ట్ర ప్రతినిధులు సైనీ రవికుమార్, సోమశేఖర్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి హరిచరన్, డి ఎస్ ఓ షేక్, ఫూట్ బాల్ కోచ్ రవి, ఖేలో ఇండియా కోచ్ కడతల రాకేష్, పి డి లక్ష్మి పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటాం

### మాజీ ఎంపీటీసీ రాజబోయిన కృష్ణ యాదవ్

మర్కుక్ ఏప్రిల్ 28 (మీడియా టుడే)



మర్క్కుక్ మండలం దామారకుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త లింగ పెంటయ్య కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఏప్రిల్ 20 రోజున చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ నాయకులు లింగ పెంటయ్య కుటుంబానికి 20.000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ గాయత్రి బాల్ నర్సయ్య మాజీ ఎంపీటీసీ రాజబోయిన కృష్ణ యాదవ్ మాజీ ఎంపీటీసీ రాజబోయిన నర్సింలు వార్డ్ మెంబెర్స్ మాదరి రేణుక శ్రీనివాస్, శ్రీలత గోపి,బి ఆర్ ఎస్ కార్యకర్తలు పత్తి రమేష్,మల్లేష్,మహేష్. రాంచంద్రం. సంతోష్,వెంకటేష్, వెంకటేష్,రాజు, సత్తయ్య.రాజు యాదగిరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య కోదండరాంకి మంత్రి పదవి ఇవ్వాలి

### దొమ్మాటి కిరణ్ కుమార్ రావు

**"నాలో ప్రాణం ఉన్నంతవరకు ఉద్యమకారులకు అండగా ఉంటా" :**

**ఎంఎల్సీ కోదండరాం**



ఉప్పల్, ఏప్రిల్ 28 (మీడియా టుడే ప్రతినిధి):

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆచార్య ఎం. కోదండరాంకి మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మీడియా కన్వీనర్ దొమ్మాటి కిరణ్ కుమార్ రావు ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యమ కాలంలో కోదండరాం చేసిన సేవలను గుర్తించి, ఆయనకు తగిన గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.మంగళవారం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమితులైన ఆచార్య కోదండరాం నివాసంలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దొమ్మాటి కిరణ్ కుమార్ రావు, కోదండరాం లాంటి ఉద్యమ నాయకులు ప్రభుత్వంలో కీలక బాధ్యతలు చేపట్టాలని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ, "నాలో ప్రాణం ఉన్నంతవరకు ఉద్యమకారులకు అండగా ఉంటా" అని తెలిపారు. ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజల కోసం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీయూఎఫ్ రాష్ట్ర మీడియా కో-కన్వీనర్ కీర్తి శ్రీనివాస్, వీరచారి, మల్లేష్ చారి, అలకుంట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్, మజ్జిగ పంపిణీ

### -సర్పంచ్ బందెల సుజాత



చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 28 :

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోహెడ మండలం కేంద్రంలో ఎండల తీవ్రత దృష్ట్యా ఉపాధి హామీ కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సర్పంచ్ బందెల సుజాత-బాలకిషన్ మంచి కార్యక్రమాన్ని చేపట్టారు. ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి, కూలీలకు వడదెబ్బ తగలకుండా ఓఆర్ఎస్ మరియు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. కూలీలు ఎండలో ఇబ్బంది పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పని ప్రదేశంలో నీడ మరియు తాగునీటి సౌకర్యం ఉండేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ పంపిణీ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేందర్,వెల్పుల వెంకటస్వామి,8వ వార్డు మెంబర్ గజ్జెల ప్రవీణ్, 10వ వార్డు మెంబర్ నంగునూరి కిరణ్, మరియు 9వ వార్డు మెంబర్ కల్పన పాల్గొన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ ఎత్తి మహేశ్, ఆశా కార్యకర్తలు పాల్గొని కూలీలకు ఆరోగ్య సూచనలు అందజేశారు.తమ సంక్షేమం పట్ల శ్రద్ధ వహించి, సమయానికి మజ్జిగ మరియు ఓఆర్ఎస్ అందజేసినందుకు కూలీలు సంతోషం వ్యక్తం చేస్తూ గ్రామ పాలకవర్గానికి మరియు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మంత్రి ఉత్తమ్‌పై అసత్య ఆరోపణలు చేస్తే సహించం

### ఒంటెద్దు నరసింహారెడ్డిపై యువజన కాంగ్రెస్ ఆగ్రహం

### యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ అజీమ్




కోదాడ, ఏప్రిల్ 28 (మీడియా టుడే)-:

రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పై బీఆర్ఎస్ నాయకుడు ఒంటెద్దు నరసింహారెడ్డి చేసిన విమర్శలను కోదాడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది. మంగళవారం కోదాడలో నిర్వహించిన సమావేశంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ అజీమ్ మాట్లాడుతూ రాజకీయ ఉనికి కోసమే నరసింహారెడ్డి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు .హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే తెలంగాణ భవన్ వేదికగా ఇటువంటి అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. మంత్రిపై చేసిన వ్యాఖ్యలకు నరసింహారెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నడిగూడెం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుండు మహేందర్, మునగాల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తక్కెళ్ళపాటి సాయి, కోదాడ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తోళ్ల ఆనంద్, యువజన కాంగ్రెస్ నాయకులు షేక్ నాగుల్ పాషా, సయ్యద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## శాతవాహన యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం (SUCTA) నూతన కార్యవర్గం ఎన్నిక

### - అధ్యక్షుడిగా డాక్టర్ ఎం. మనోజ్ కుమార్

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 28 :

కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ాఖజూూ) నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం యూనివర్సిటీ క్యాంపస్‌లో జరిగిన సమావేశంలో అధ్యాపకులందరూ కలిసి రాబోయే కాలానికి సంఘం ప్రతినిధులను ఎంపిక చేశారు.

**నూతన కార్యవర్గ బాధ్యులు:**

అధ్యక్షులు (గ్రాీవంఱఅవత్): డాక్టర్ ఎం. మనోజ్ కుమార్ జనరల్ సెక్రటరీ:లి డాక్టర్ జి. రమేష్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్స్: డాక్టర్ డి. విజయ్ కుమార్, డాక్టర్ జ౨. అనిల్ కుమార్ జాయింట్ సెక్రటరీస్:లి డాక్టర్ టి. కృష్ణ కుమార్, డాక్టర్ వి. ప్రదీప్ రాజ్ కోశాధికారి గా డాక్టర్ కె. తిరుపతి పి.ఆర్.ఓ (్గ=ూా):లి డాక్టర్ పి. క్రాంతి రాజు కార్యవర్గ సభ్యులు: కాలేజీ ఇన్‌చార్జీలుగా డాక్టర్ కె. రాజు, డాక్టర్ డి. విజయ్ ప్రకాష్, డాక్టర్ జె. అశ్విని, శ్రీమతి కె. సావిత్రి, డాక్టర్ వై. ప్రసాద్ ఎన్నికయ్యారు. ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా డాక్టర్ ఏ. రవి కుమార్, డాక్టర్ ఎస్. కిరణ్, డాక్టర్ ఎం. అర్జున్ గౌడ్, డాక్టర్ కె. తిరుపతి రెడ్డి మరియు డాక్టర్ డి. యశ్వంత్ రావు బాధ్యతలు చేపట్టారు.




**వీసీ, రిజిస్ట్రార్ల అభినందనలు :**

నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యు. ఉమేష్ కుమార్ ను మరియు లిలిరిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. సతీష్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వీసీ మరియు రిజిస్ట్రార్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ, యూనివర్సిటీ అభివృద్ధిలో మరియు అకడమిక్ పురోగతిలో కాంట్రాక్ట్ అధ్యాపకుల కృషి అభినందనీయమని కొనియాడారు.

# ఉపాధి హామీ చట్ట రక్షణకు ఉద్యమిద్దాం

### ములకలపల్లి రాములు పిలుపు




చిలుకూరు ఏప్రిల్ 28 (మీడియా టుడే )

చిలుకూరు( బేతోలు ) దేశవ్యాప్తంగా వామపక్ష ఉద్యమాలు పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు మంగళవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చిలుకూరు మండల ఏడవ మహాసభ బేతోలు గ్రామంలో రైతు వేదికలో జరిగింది ఈ మహాసభకు ముఖ్య అతిథిగా రాములు హాజరై మాట్లాడుతూ పేదలకు వరం లాంటి ఈ చట్టాన్ని కేంద్రంలో ఉన్న మోడీ సర్కార్ రద్దుచేసి వి బి జి రాంజీ అనే పేరుతో పథకాన్ని తెచ్చారని ఆయన విమర్శించారు ఈ పథకం పేదలకు వ్యతిరేకమైందని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి చట్టరక్షణకు అందరూ కలిసి పోరాడాలని ఆయన అన్నారు ఈ దేశంలో ఉన్న కార్మికులను రైతులని మోసం చేసి చివరకు వ్యవసాయ కార్మికులను కూడా మోడీ మోసం చేస్తున్నారని ఆయన విమర్శించారు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన జిరాంజీ పథకాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఉపాధి పని ప్రదేశంలో పనిచేస్తున్న కూలీలకు రెండుసార్లు ఫోటో వల్ల తీవ్ర ఇబ్బందులు గురి అవుతున్నారని ఆన్లైన్ ఫోటో పద్ధతిని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు యూపీ వన్ ప్రభుత్వంలో కమ్యూనిస్టులు పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని మోడీ సర్కారు మళ్లీ పునర్దించకుంటే మోడీ గద్దె దిగేంతవరకు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఆరే రామకృష్ణారెడ్డి నడిగూడెం మండల కార్యదర్శి సయ్యద్ హుస్సేన్ కొండాపురం గ్రామ సర్పంచ్ కత్తి బాబు చిలుకూరు మండల అధ్యక్ష కార్యదర్శులు గట్టు లింగయ్య నారసాని వెంకటేశ్వర్లు కొండాపురం గ్రామం మాజీ ఉపసర్పంచ్ లింగం మల్లయ్య వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు గద్దపాటి నాగమణి సిఐటియు మండల కన్వీనర్ గద్దపాటి కిరణ్ సుందరయ్య మాతంగి లింగయ్య తదితరులు పాల్గొన్నారు చిలుకూరు మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా గట్టు లింగయ్య నారసాని వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు

# బాల్యవివాహం బతుకు ఆగం

### బాల్య వివాహాలు రహిత జిల్లాగా మెదక్ ను తీర్చిదిద్దాలి అదనపు కలెక్టర్ నగేష్



మెదక్ (మీడియా టుడే) ఏప్రిల్ 28

ప్రజాపాలనబి 99 రోజుల ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా మెదక్ పట్టణం రాందాస్ చౌరస్తాలో మహిళా,శిశు, దివ్యాంగుల, మరియు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో బాల్యవివాహం బతుకు ఆగం అనే నినాదంతో రాందాస్ చౌరస్తాలో మానవహారం చేపట్టారు.. ఈ కార్యక్రమానికి మెదక్ అదనపు కలెక్టర్ నాగేష్ మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బాల్య వివాహాన్ని ఆపి ఆరోగ్యకరమైన, విద్యావంతమైన సురక్షిత సమాజాన్ని నిర్మించాలని మెదక్ అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు.. బాలికల సంరక్షణ కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అనేక చట్టాలు హక్కులు తీసుకువచ్చిందని వాటిని సద్వినిగం చేసుకోవాలని కోరారు అనంతరం బాల్యవివాహాలను రద్దు చేయాలని ప్రతిజ్ఞ చేశారు.బాల్య వివాహాల నివారణకు ప్రతి ఒక్కరికి సంపూర్ణ అవగాహన కల్పించాలని బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి,డీఎఫ్.ఓ జోజి, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డీఈఓ విజయ, యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్ ఇతర శాఖల జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు వార్డు కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

# "పోలీసులు మీకోసం అరైవ్ అలైవ్ భాగంగా100 హెల్మెట్స్ పంపిణీ"

### "ప్రతి ప్రయాణం సురక్షితం కావాలి -- హెల్మెట్ తప్పనిసరి: ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్"





**కొమురం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి// కెరమెరి, ఏప్రిల్28(మీడియా టుడే)**

"పోలీసులు మీకోసం" మరియు "అరైవ్ అలైవ్" కార్యక్రమాల భాగంగా కెరమెరి మండలం అగర్వాడ గ్రామంలో కేరమేరి పోలీసుల ఆధ్వర్యంలో, గ్రామ సర్పంచ్ మరియు గ్రామస్తుల సహకారంతో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్ హాజరై, గ్రామస్తులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ మరియు గ్రామస్తుల చొరవతో గ్రామంలో 100 హెల్మెట్లు అందించాలనే సంకల్పం తీసుకోవడం అభినందనీయమని ఎస్పీ ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. చిన్నపిల్లలు ప్రయాణించే సమయంలో కూడా హెల్మెట్ ధరింప చేయాలని, అలాగే వాహనంపై వెనుక కూర్చునే వ్యక్తి కూడా హెల్మెట్ ధరించడం అత్యంత అవసరమని తెలిపారు. వ్యక్తిగత భద్రతా జాగ్రత్తలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. తదనంతరం గ్రామస్తులతో కలిసి రోడ్డు భద్రత నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. హెల్మెట్ వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచే లక్ష్యంతో గ్రామస్తుల బైక్ ర్యాలీ ని ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాంకిడి సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, కేరమేరి ఎస్సై మధుకర్, గ్రామ సర్పంచ్ రోజా సోనాజీ , గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చైల్డ్ సేఫ్టీపై అవగాహన కార్యక్రమం




**నిజామాబాదు, ఏప్రిల్ 28 (మీడియా టుడే ప్రతినిధి)**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చైల్డ్ సేఫ్టీపై అవగాహన కార్యక్రమం నిజామాబాదు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశానుసారంగా, నిజామాబాద్ భరోసా సెంటర్ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా చైల్డ్ సేఫ్టీ అంశంపై ఎా= జూనియర్ కళాశాల, విక్టర్ జూనియర్ కళాశాలల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో డబ్ల్యూఎస్ఐ పుష్పావతి, కో-ఆర్డినేటర్ రోజా, భరోసా సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళల భద్రత, బాలల రక్షణ, లింగ సమానత్వం, పితృస్వామ్యం, జెండర్ బైయాస్, సైబర్ నేరాల నివారణ, బాల్య వివాహాల నిర్మూలన , భరోసా సెంటర్ అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు. మహిళలు, బాలికలు తమ హక్కులపై అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని, పితృస్వామ్య భావనలు ,జెండర్ వివక్షను గుర్తించి ఎదుర్కోవాలని, సైబర్ మోసాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, బాల్య వివాహాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులు ఇలాంటి అవగాహన కార్యక్రమాలను గ్రామ స్థాయిలో మరింత విస్తరించాల్సిన అవసరాన్ని పేర్కొన్నారు.

# క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలి

### నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి - రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

### క్రీడాకారులను అభినందించి కీలక సూచనలు - ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని క్రీడాకారులకు సూచనలు



**నిజామాబాదు, ఏప్రిల్ 28 (మీడియా టుడే ప్రతినిధి):**

క్రీడాకారులు అవకాశాలను అందిపుచ్చుకొని రాష్ట్ర,జాతీయస్థాయిలో రాణించాలని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బేస్ బాల్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలబాలికల 6వ తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బేస్ బాల్ చాంపియన్షిప్ 2026 పోటీలు డిచ్పల్లి 7 వ బెటాలియన్ మైదానంలో నిర్వహించగా ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని జ్యోతి ప్రజ్వలనతో పోటీలను ఘనంగా ప్రారంభించారు. అటు కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేను పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సాధించిన పలువురిని సన్మానించారు. కాగా మూడు రోజుల పాటు కొనసాగనున్న ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారు జాతీయస్థాయిలో రాణించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి క్రీడలకు పెద్దపీట వేస్తున్నారని చెప్పారు. క్రీడాకారులు అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నతంగా రాణించి జిల్లాకు గొప్ప పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడల ద్వారా మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. కేవలం ఇవి క్రీడల వరకే కాకుండా ఉద్యోగ అవకాశాల్లో కూడా కీలకపాత్ర పోషిస్తాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక 7 వ బెటాలియన్ కమాండెంట్ సత్యనారాయణ, ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అమృతాపూర్ గంగాధర్, ప్రధాన కార్యదర్శి పొలసాని శ్రీనివాస్, ఉమ్మాజి నరేష్, మునిపల్లి సాయి రెడ్డి, నంబర్ 1 డివిజన్ కార్పొరేటర్ అగ్గు భోజన్న, బాగారెడ్డి, రాంచందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ధర్మగౌడ్, సుదర్శన్,సాయరెడ్డి, బేస్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్వేత,కోశాధికారి డా. కృష్ణ, జిల్లా కార్యదర్శి సొప్పరి వినోద్, క్రీడాకారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే కందాల రూ2లక్షలఐదు వేలు విరాళం

### మే9నుండి12వరకుస్వామివారి ప్రతిష్ట మహోత్సవం

### 11నభక్తులకుమహాఅన్నదాన కార్యక్రమం



**నేలకొండపల్లి ఏప్రిల్28 మీడియా టుడే**

పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి అనునిత్యం తన దైవభక్తిని చాటుకుంటున్నారు. నియోజకవర్గంలో ఎక్కడ నూతన దేవాలయం నిర్మాణం జరిగిన విరాళాలు అందిస్తూ ఆలయాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారు. తాజాగా నేలకొండపల్లి మండల పరిధిలోని భైరవునిపల్లి గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో "స్వామి ప్రతిష్టాపన కార్యక్రమానికి కందాళ ఉపేందర్ రెడ్డి రెండు లక్షల ఐదు వేల రూపాయలు విరాళం అందించినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు గౌడ సంఘం ప్రతినిధులు తెలిపారు సోమవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడారు. పాలేరు నియోజకవర్గంలో నూతనంగా నిర్మించిన ఆలయాలు చర్చిలు, మసీదులు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి సహకారంతోనే అత్యంత అందంగా అద్భుతంగా తీర్చిదిద్దుకోవడం జరిగిందన్నారు. వారి చలువతోనే నియోజకవర్గంలో అనేకమంది అనారోగ్య కారణాలతో మరణించిన బాధిత కుటుంబాలకు తన సొంత ఖర్చులతో పదివేల రూపాయల స్కీముతో పాటు రోడ్డు ప్రమాదాలలో గాయపడిన బాధిత కుటుంబాలకు, పై చదువులు చదువుకునేందుకు పేద విద్యార్థులకు కోట్లాది రూపాయలు అందించి ఆదుకున్నారన్నారు. రాబోయే రోజుల్లోనూ ఆలయ అభివృద్ధికి మరింత తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఆలయ నిర్మాణానికి విరాళం అందించిన మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డికి, సహకరించిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్యకు దేవాలయ నిర్మాణ కమిటీ, భైరవునిపల్లి గ్రామ గౌధ సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మే నెల 11న శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. భైరవునిపల్లి గ్రామంలో మే 9 నుండి 12 వరకు జరుగే శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్ట ఖర్చులతో పాటు మే 11 న అన్నదాన కార్యక్రమాన్ని కూడా పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, విజయమ్మ దంపతుల సహకారంతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘీయులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ, భైరవునిపల్లి గౌడ సంఘం తెలిపారు.

# ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం

### భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహణ



**జగదేవ్ పూర్ , ఏప్రిల్ 28, ( మీడియా టూ డే )**

జగదేవపూర్ మండల కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం ఆధ్యాత్మిక ఉత్సాహం మధ్య అత్యంత వైభవంగా జరిగింది. గౌడ కులస్తుల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అమ్మవారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేయగా, గౌడ కులస్తులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మంగళ వాయిద్యాలు, బోనాలు మరియు అన్నదాన కార్యక్రమాలతో గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది.

# ఓటరు జాబితా మ్యాపింగ్ వేగవంతం చేయాలి: కలెక్టర్ మను చౌదరి

### పురోగతి లేకపోతే కఠిన చర్యలు తప్పవు అధికారులకు హెచ్చరిక




**మీడియా టుడే,మేడ్చల్ జిల్లా ప్రతినిధి(ఏప్రిల్ 28):**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా 2002 నుండి ఉన్న ఓటరు జాబితాను 2025 జాబితాకు అనుగుణంగా సవరించే మ్యాపింగ్ ప్రక్రియ పురోగతిపై మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి సమీక్షించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షకు అదనపు కలెక్టర్లు ఫైజన్ అహ్మద్, విజయేందర్ రెడ్డిలతో పాటు డీసీ, ఈఆర్ఓలు, ఏఆర్ఓలు హాజరయ్యారు. ఇంటింటి సర్వే ద్వారా సేకరించిన వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, బిఎల్ఓలకు ఒకచోట ఎక్కువ, మరొకచోట తక్కువగా కాకుండా సమానంగా లిస్టులు కేటాయించాలని సూచించారు. తహాసీల్దార్లు మ్యాపింగ్ ప్రక్రియపై దృష్టి సారించి వెరిఫికేషన్‌ను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం తక్కువగా ఉన్న మ్యాపింగ్ శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచిస్తూ, కనీస పురోగతి లేకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో తహాసీల్దార్లు, డిప్యూటీ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష నిర్వహణలో నిర్లక్ష్యం అస్సలు వద్దు

### అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

### అభ్యర్థులకు పూర్తి సౌకర్యాలు కల్పించాలి

### ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలి



**మీడియా టుడే,మేడ్చల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 28):**

మే 3న నిర్వహించనున్న నీట్ పరీక్ష (నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్)ను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 12 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. నీట్ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. ఈ పరీక్షకు జిల్లాలో నుంచి 3,468 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. చివరి నిమిషంలో ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళికతో రావాలని తెలిపారు. హాల్ టికెట్‌లో పేర్కొన్న అన్ని నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు విద్యుత్, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. వైద్య సిబ్బంది మెడికల్ కిట్లు, అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దివ్యాంగ అభ్యర్థులకు వీల్‌చైర్లు వంటి సదుపాయాలు అందుబాటులో ఉంచాలని డిడబ్ల్యూఓ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ చంద్రావతి, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103